జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 20 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 43 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నీట్ విద్యార్థులకు డ్రెస్ కోడ్

నీట్ ప్రవేశ పరీక్షలు 2026 మే 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తుంది. ఇది పెన్, పేపర్ మోడ్ పరీక్ష. ఏప్రిల్ 12వ తేదీనే దీనికి సంబంధించి దేశవ్యాప్తంగా పూర్తి వివరాలు కూడా ఎన్‌టీఏ షేర్ చేసింది. పరీక్ష కేంద్రాలకు సంబంధించిన వివరాలు కూడా విడుదల

మిగతా1 2లో..

## ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

**భారీ వాహనాల పార్కింగ్‌కు పూర్తి నిషేధం**

**కీలక మార్గదర్శకాలను జారీ చేసిన సుప్రీం**

దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు ప్రమాదాలకు కేంద్రాలుగా మారకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పాలనాపరమైన నిర్లక్ష్యం, మౌలిక సదుపాయాల లోపాలు

మిగతా 2లో..

# నేడు రెండో విడత రైతుభరోసా విడుదల

### కాటారం సభ వేదికగా ప్రారంభించనున్న సిఎం

### 45 లక్షల మంది రైతులకు ప్రయోజనం

రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. రైతు భరోసా నిధుల విడుదలపై అప్డేట్ ఇచ్చింది. ఏప్రిల్ 20వ తేదీన రెండో విడత రైతుభరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో మొత్తం రూ.5,653 కోట్ల నిధులు జమ కానున్నాయని అధికారులు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే తొలి విడత రైతుభరోసా నిధులను విజయవంతంగా పంపిణీ చేసింది. మార్చి 22న సిద్దిపేట జిల్లా నర్మెటలో

మిగతా 12లో..




# చర్చలు ఫలించేనా?

- అమెరికా- ఇరాన్ రెండో విడత చర్చలు
- పాక్ వేదికగా మరోమారు చర్చలు
- ఇరాన్‌తో అమెరికా ముఖాముఖి భేటీ
- పాక్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు!
- ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించింది
- మా ఆఫర్‌ను ఇరాన్ స్వీకరించాల్సిందే
- విద్యుత్ ప్లాంట్లు, వంతెనలు కూల్చేస్తాం
- హర్మూజ్ మూతపడితే ఇరాన్‌కే నష్టం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- అమెరికన్ల చర్యలతో ప్రపంచానికి ముప్పు
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర ముప్పు
- ఇరాన్ మంత్రి సయీద్ ఖతీబ్జాదే వెల్లడి
- ఇరాన్ నౌకను సీజ్ చేసిన అమెరికా
- ప్రతీకారం తీర్చుకుంటామన్న టెహ్రాన్




ఇరాన్‌తో రెండో విడత చర్చలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేశారు. సోమవారం రోజు (ఏప్రిల్ 20న) పాకిస్థాన్ రాజధాని నగరం ఇస్లామాబాద్‌లో ఇరాన్‌తో అమెరికా ప్రతినిధులు ముఖాముఖి చర్చలు జరుపుతారని ఆయన వెల్లడించారు. అయితే అమెరికా ప్రతినిధుల జాబితాలో ఎవరెవరు ఉన్నారనే సమాచారాన్ని ట్రంప్ బహిర్గతపర్చలేదు. తొలి విడత చర్చల్లో పాల్గొన్న అమెరికా ప్రతినిధి బృందానికి వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ సారథ్యం వహించారు. ఇక ఇదే సోషల్ మీడియా పోస్ట్‌లో ఇరాన్‌పై ట్రంప్ పలు ఆరోపణలు చేశారు. శనివారం రోజు హర్మూజ్ జలసంధి మార్గంలో వెళ్తున్న ట్యాంకర్లపైకి కాల్పులు జరపడం ద్వారా సీజ్‌ఫైర్ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. అమెరికా ఇస్తున్న ఆఫర్‌ను ఇరాన్ స్వీకరించకుంటే, ఆ దేశంలోని పౌర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని అమెరికా ప్రెసిడెంట్ హెచ్చరించారు. ఇరాన్‌లోని ప్రతీ ఒక్క విద్యుత్ ప్లాంటును, వంతెనను లేపేస్తామని

మిగతా 2లో..

# అగ్నికి ఆహుతి

- తమిళనాడులో ఘోర ప్రమాదం
- బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- 23 మంది మృతి, పలువురికి గాయాలు
- ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

తమిళనాడులోని ఓ ప్రైవేటు బాణసంచా కర్మాగారంలో ఘోర ప్రమాదం సంభవించింది. విరుద్ నగర్ సమీపంలోని కట్టనార్‌పట్టిలో ఉన్న ఓ బాణ సంచా తయారీ పరిశ్రమలో ఆదివారం మధ్యాహ్న సమయంలో ఫ్యాక్టరీలో భారీ పేలుడు జరగడంతో 23 మంది మరణించగా,

మిగతా 2లో..



## ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికీ ఉచిత ప్రయాణం

- కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- జూన్ 2 నుంచి పథకాన్ని అమలుచేసే చాన్స్
- ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకే నిర్ణయం
- ఉదయం 5గంటల నుంచే మెట్రో రైళ్లు!



భాగ్యనగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా ఎంఎంటీఎస్ ట్రైన్లలో మహిళలు, పురుషులు సహా అందరికీ ఉచిత ప్రయాణం అందించేలా చర్యలు తీసుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఫలితంగా రవాణా ఖర్చులు తగ్గి ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది. తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలుచేసేందుకు సర్కారు సిద్ధం అవుతోంది. ఇదే విషయాన్ని వివరిస్తూ దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాయగా సమాధానం కూడా వచ్చింది. ఎంఎంటీఎస్‌లో ఉచిత ప్రయాణ పథకానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా 12లో..

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు

# ఆమోదించండి

### గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. దీంతో పాటు విద్యారంగానికి సంబంధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా లోక్‌భవన్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

మిగతా 12లో..




## మారథాన్ ప్రపంచ రికార్డును బద్దలుగొట్టిన రోబో

ప్రపంచంలో అత్యంత వేగంగా పరుగెత్తే వ్యక్తి ఎవరంటే అందరికి వెంటనే గుర్తుకు వచ్చే పేరు హుస్సేన్ బోల్ట్. అయితే, అంతటి దిగ్గజాల రికార్డులను సైతం తిరగారాసేలా చైనాకు చెందిన ఓ కంపెనీ రోబోను సృష్టించింది. ఆ రోబో మనుషుల కంటే వేగంగా పరుగెత్తి ప్రపంచ రికార్డులను సైతం తునాతునకలు చేసింది.

మిగతా 2లో..

### నేడు జగిత్యాలలో కేసీఆర్ భారీ..

# బహిరంగ సభ

- బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి నాంది..
- మళ్లీ ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ బాస్!
- ఏడాది తరువాత జనంలోకి కేసీఆర్..
- బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాష్ట్ర రాజకీయాలకు ఎప్పుడూ కేంద్రబిందువే. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సోమవారం జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు. దాదాపు ఏడాది తరువాత కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనుండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి పెరిగింది. బీఆర్ఎస్ నాయకుడు రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ రేపు జగిత్యాలలో భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సభలో 4 దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. ఇది బీఆర్ఎస్ పార్టీలో చేరికల్ని సూచిస్తుంది. ప్రస్తుతం ప్రజలు రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ

మిగతా 2లో..

# సంపాదకీయం

## జగన్.. చపలచిత్త రాజకీయాలు!

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని అన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉ ఒదనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

## కాల్పులతో దద్దరిల్లిన అగ్రరాజ్యం..

అమెరికాలో తుపాకీ సంస్కృతి మరోసారి పడగవిప్పింది. లూసియానా రాష్ట్రంలో జరిగిన కాల్పుల ఘటనలో 8 మంది చిన్నారుల ప్రాణాలు గాల్లో కలిసాయి. ఒకే కుటుంబానికి చెందిన చిన్నారులపై బంధువే కాల్పులు జరపడం విస్మయానికి గురిచేస్తోంది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ మారణ హోమం అమెరికాలో భద్రతపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తుతోంది. లూసియానాలోని ష్రెవెపోర్ట్ నగరంలో ఆదివారం ఉదయం 6గంటల ప్రాంతంలో ఈ ఘోరం జరిగింది.

# చర్చలు ఫలించేనా?

మొదటిపేజీ తరువాయి..

ఆయన అల్టిమేటం ఇచ్చారు. అయితే దీనిపై ఇరాన్ ఇంకా స్పందించలేదు. 'బుల్లెట్లతో ఫైరింగ్ చేయాలని ఇరాన్ నిర్ణయించుకుంది. శనివారం రోజు హర్మూజ్ మార్గంలో ట్యాంకర్లపైకి ఇరాన్ కాల్పులు జరిపింది. తద్వారా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉ ల్లంఘించింది. ఈ దాడికి గురైన వాటిలో ఒక ఫ్రెంచ్ నౌక, ఒక యూకే నౌక కూడా ఉన్నాయి. ఇరాన్ అలా చేయడం సరికాదు. ఇరాన్‌తో చర్చల కోసం నా ప్రతినిధులు సోమవారం సాయంత్రం కల్లా పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు చేరుకుంటారు. మేమే ముట్టడి ద్వారా హర్మూజ్‌ను మూసేశాం. కానీ విచిత్రంగా హర్మూజ్‌ను మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించుకుంది. తెలిసో తెలియకో ఇరానే మాకు సాయం చేస్తోంది. హర్మూజ్ మూసివేతతో ఇరాన్‌కే నష్టం. ప్రతిరోజూ రూ.4,630 కోట్ల (500 మిలియన్ డాలర్ల) దాకా నష్టం వస్తుంది. అమెరికాకు నష్టమేం లేదు' 'వాస్తవానికి ముడి చమురు కోసం చాలా నౌకలు అమెరికాలోని టెక్సాస్, లూసియానా, అలస్కాలకు వస్తున్నాయి. ఎప్పుడూ బలవంతుడిగా కనిపించాలి అనుకునే ఇరాన్ ఐఆర్‌జీసీ దయవల్ల ఇది సాధ్యమైంది! మేం చాలా న్యాయమైన,సహేతుకమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. వాళ్లు దాన్ని అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఒకవేళ వారు అంగీకరించకపోతే, ఇరాన్‌లోని ప్రతి ఒక్క విద్యుత్ ప్లాంటును, ప్రతి ఒక్క వంతెనను అమెరికా నేలమట్టం చేయబోతోంది. ఇకపై నేను మంచివాడిని కాను! వాళ్లు వేగంగా, సులభంగా పతనమవుతారు. ఒకవేళ ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, గత 47 సంవత్సరాలలో ఇతర అమెరికా అధ్యక్షులు ఇరాన్‌కు చేసి ఉండాల్సిన పనిని చేయడం నాకు గౌరవంగా ఉ ంటుంది. ఇదే సమయం!' అని పేర్కొంటూ ట్రూత్ సోషల్‌లో అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. అమెరికా - ఇరాన్ మధ్య కుదిరిన 14 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్ 22న (బుధవారం) అర్ధరాత్రి ముగియనుంది. ఈనేపథ్యంలో రెండో విడత శాంతి చర్చల కోసం అమెరికా, పాకిస్థాన్ దేశాల వైపు నుంచి తమకు ప్రతిపాదనలు అందాయని ఇరాన్ శనివారమే వెల్లడించింది. రెండో విడత అమెరికా - ఇరాన్ చర్చల కోసం పాక్‌లోని ఇస్లామాబాద్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇరుదేశాల ప్రతినిధులకు ఆతిథ్యాన్ని ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అమెరికా బృందానికి భద్రత కల్పించేందుకు అమెరికా అడ్వాన్స్ సెక్యూరిటీ టీమ్‌లు ఇప్పటికే ఇస్లామాబాద్‌కు చేరుకున్నాయి. తొలి విడత చర్చల్లో ఇరాన్ ప్రతినిధి బృందానికి సారథ్యం వహించిన పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘెర్ ఘాలిబాఫ్ శనివారం రోజు అమెరికాపై నిప్పులు చెరిగారు. ఇరాన్ ఓడరేవుల ముట్టడిని కొనసాగిస్తామని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన ప్రకటనను ఆయన తప్పుపట్టారు. ఈ ముట్టడి ఫలితంగా హర్మూజ్ జలసంధిని ఇరానే దాటలేని పరిస్థితి ఏర్పడినందున, ఇతర దేశాల నౌకలనూ ఈ మార్గం మీదుగా వెళ్లనిచ్చేది లేదని తేల్చి చెప్పారు. ట్రంప్ అజ్ఞానంతో ఈ అమాయకపు నిర్ణయాన్ని తీసుకున్నారని బాఘెర్ ఘాలిబాఫ్ వ్యాఖ్యానించారు. తమకు అమెరికాపై బలమైన అపనమ్మకం ఏర్పడినప్పటికీ, ప్రస్తుత తరుణంలో శాంతినే కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య పెద్ద గ్యాప్ ఉ న్నప్పటికీ, దౌత్య వ్యవహారాల్లో తాము వెనకడుగు వేసేది లేదన్నారు. 'అమెరికన్ల చర్యలతో యావత్ అంతర్జాతీయ సమాజానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు పెరుగుతోంది. తప్పుడు లెక్కలతో అమెరికన్లు నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనివల్ల మొత్తం కాల్పుల విరమణ ఒప్పందం ప్రశ్నార్థకంగా మారుతోంది' అని తాజాగా ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి సయీద్ ఖతీబ్జాదే వ్యాఖ్యానించారు. యుద్ధం ముగింపు కోసం జరిగే రెండో విడత చర్చలు కోసం ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న వేళ అనూహ్య పరిణామం జరిగింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్ జెండాతో ప్రయాణిస్తున్న ఓ నౌకను అమెరికా సీజ్ చేసింది. తాము జారీ చేసిన పలు హెచ్చరికలను విస్మరించి, దిగ్బంధనాన్ని దాటినందున ఆ నౌకపై కాల్పులు జరిపి దానిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అయితే ఈ చర్యలకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సైన్యం ప్రకటించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# అగ్నికి ఆహుతి

మొదటిపేజీ తరువాయి..

పలువురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బాణాసంచా పేలుడు ధాటికి కలిగిన ప్రకంపనలు 10 కి.మీ దూరం వరకు విస్తరించాయని స్థానికులు చెబుతున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ప్రస్తుతం సహాయక చర్యలు చేపట్టారు. పేలుడు ధాటికి బాణసంచా తయారీ పరిశ్రమ పూర్తిగా ధ్వంసమైంది. పేలుడు తీవ్రతకు పరిసరాలు కంపించిపోయాయి. సమీప ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ విషాధ ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆరా తీశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని మంత్రులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని సూచించారు. మరోవైపు ఈ పేలుడు ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారీ ప్రాణనష్టం సంభవించడం తమను ఎంతో కలచివేసిందని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తమిళనాడు విరుదునగర్ జిల్లా కాటునార్‌పట్టిలో ముత్తుమాణికంకు చెందిన 'వనజ ఫైర్‌క్రాకర్' ఫ్యాక్టరీ ఉంది. దీనికి ప్రభుత్వ అనుమతి ఉ ంది. ఈ కర్మాగారంలోని 10కి పైగా గదులు ఉన్నాయి. వాటిలో సుమారు 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఈ రోజు సెలవు దినం అయినప్పటికీ, ఫ్యాక్టరీ ముందు భాగంలోని వరాండాలో బాణసంచా తయారీ, ముడి పదార్థాల నిర్వహణ పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే ముడి పదార్థాలు ఒకదానికొకటి రాపిడికి గురై ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు ప్రాథమిక సమాచారం. దీనితో క్షణాల వ్యవధిలోనే మంటలు ఫ్యాక్టరీ అంతటా వేగంగా వ్యాపించి భారీ పేలుడు సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఘటనలో 23 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్ర గాయాలతో విరుదునగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. దీనివల్ల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాగా, ప్రమాదం జరిగిన తర్వాత ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, సహాయక దళాలు సహాయక చర్యలు చేపట్టాయి. రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిన తర్వాతే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. మరోవైపు, ఈ దుర్ఘటనపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ప్రమాదంలో 23 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలిపారు.

### నేడు జగిత్యాలలో కేసీఆర్ భారీ..

# బహిరంగ సభ

మొదటిపేజీ తరువాయి..

ఒండున్నరేళ్ల పాలనతో ప్రజలు విసిగిపోయారు' అని ఆయన పేర్కొన్నారు. 'కేసీఆర్ ఒక భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని మేం ప్రకటించగా కాంగ్రెస్ పార్టీలో అలజడి మొదలైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే రోజున కాళేశ్వరం సమీపంలోని ఒక ప్రాంతంలో సభను ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ బహిరంగసభ హైలైట్ కావొద్దని, సభకు తగినంత మైలేజీ రాకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అదే సమయానికి సభను నిర్వహిస్తోంది. రేపు జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ సభ తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి మా ప్రచారానికి నాంది పలుకుతుందని' రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసిన కరీంనగర్ గడ్డపై తన పట్టును మళ్లీ నిరూపించుకునేందుకు గులాబీ అధినేత కేసీఆర్ సిద్ధమయ్యారు. ఉ మ్మడి కరీంనగర్ జిల్లా పశ్చిమ ప్రాంతమైన జగిత్యాల జిల్లాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. సుదీర్ఘ కాలం పాటు తన రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డిని ఈ సభలో కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించనున్నారు. 4 దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి చేరిక బీఆర్ఎస్ శ్రేణులకు నైతిక



బలాన్ని ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏడాది నుంచి కొంత మౌనంగా ఉన్న కేసీఆర్ ఈ సభ వేదికగా కాంగ్రెస్ పాలనపై తనదైనశైలిలో విమర్శనాస్త్రాలు సంధించే అవకాశం ఉందని తెలుస్తోంది. గత ఏడాది బీఆర్ఎస్ రజతోత్సవ వేడుక సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు హాజరైన తరువాత మీడియాతో మాట్లాడి తమ వెర్షన్ తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల గడువు ముగియడం, సగం టర్మ్ ముగిసింది కనుక కేసీఆర్ జగిత్యాల వేదికగా గర్జిస్తారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అధికారంలోకి రావడానికి ఇక్కడి నుంచి బీఆర్ఎస్ తమ గ్రౌండ్ వర్క్ మొదలుపెడుతుందని చర్చ జరుగుతోంది.

## నీట్ విద్యార్థులకు డ్రెస్ కోడ్

మొదటిపేజీ తరువాయి..

చేశారు. అతి త్వరలో ఈ నీట్ పరీక్షలకు సంబంధించిన అడ్మిట్ కార్డులను కూడా విడుదల చేస్తుంది. రిజిస్ట్రేషన్ విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తద్వారా పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తారు. అయితే దీంతో పాటు నీటి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు డ్రెస్ కోడ్ కూడా తప్పనిసరి చేసింది.

## ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు

మొదటిపేజీ తరువాయి..

ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోడ్డు భద్రతను బలోపేతం చేయడానికి దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యంగా జాతీయ రహదారులపై భారీ, వాణిజ్య వాహనాల పార్కింగ్‌పై పూర్తిగా నిషేధం విధిస్తూ కఠిన ఆదేశాలు ఇచ్చింది. 2025 నవంబర్ 2, 3 తేదీల్లో రాజస్థాన్‌లోని ఫలోడి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యవస్థాపరమైన లోపాలను పరిశీలించిన అనంతరం దేశవ్యాప్తంగా అమలు చేయాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలను ప్రకటించింది. దేశంలో మొత్తం రహదారుల పొడవులో జాతీయ రహదారులు కేవలం 2 శాతం మాత్రమే ఉ న్నప్పటికీ, మొత్తం రోడ్డు ప్రమాద మరణాల్లో దాదాపు 30 శాతం వాటిపైనే జరుగుతున్నాయని సుప్రీంకోర్టు గమనించింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. నివారించగల కారణాల వల్ల ఒక్క ప్రాణం కూడా కోల్పోవడం రాష్ట్ర వ్యవస్థ వైఫల్యమని ధర్మాసనం స్పష్టం చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కేవలం ప్రాణాలను రక్షించడం మాత్రమే కాకుండా, సురక్షిత వాతావరణాన్ని కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. మానవ ప్రాణాల రక్షణ కంటే ఆర్థిక లేదా పరిపాలనా పరిమితులు ముఖ్యమవ్వవని తేల్చిచెప్పింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జాతీయ రహదారుల క్యారేజ్‌వే, పేవ్డ్ షోల్డర్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ వాహనాలు నిలపకూడదు. కేవలం ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ బేలు, లే-బైలు లేదా రహదారి పక్కన ఏర్పాటు చేసిన సదుపాయాల వద్ద మాత్రమే వాహనాలను నిలపాలి. ఈ నిబంధనల అమలుకు అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఆటీమ్స్) వినియోగించాలి. రియల్‌టైమ్ అలర్ట్‌లు, ఫూటా ఆధారిత ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలు, ఈ- చలాన్ల ద్వారా ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జాతీయ రహదారుల రైట్ ఆఫ్ వే పరిధిలో కొత్తగా డాబాలు, హోటళ్లు, వాణిజ్య నిర్మాణాలు నిర్మించడం తక్షణమే నిషేధించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇప్పటికే ఉన్న అనధికార నిర్మాణాలను 60 రోజుల్లోపు తొలగించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేసింది. హైవే భద్రతా జోన్లలో ఎలాంటి కొత్త లైసెన్సులు లేదా ఎన్ఓసీలు ఇవ్వాలంటే ముందుగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ లేదా పీడబ్ల్యూడీ అనుమతి తప్పనిసరి. ఇప్పటికే జారీ చేసిన లైసెన్సులను 30 రోజుల్లోపు సమీక్షించాలని సూచించింది. ప్రతి జిల్లాలో జాతీయ రహదారులు ఉన్న చోట జిల్లా స్థాయిలో రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో జిల్లా యంత్రాంగం, పోలీసులు, , పీడబ్ల్యూడీ, స్థానిక సంస్థల ప్రతినిధులు ఉండాలని పేర్కొంది. ఈ టాస్క్ ఫోర్స్ 15 రోజుల్లోపు ఏర్పాటై పనులు ప్రారంభించాలి. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. సరైన లైటింగ్, స్పీడ్ డిటెక్టర్లు, సీసీటీవీ కెమెరాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. హైవే పట్రోలింగ్‌ను బలోపేతం చేయాలని, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

## మారథాన్ ప్రపంచ రికార్డును బద్దలుగొట్టిన రోబో

మొదటిపేజీ తరువాయి..

21 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 50 నిమిషాల 26 సెకన్లలోనే పూర్తి చేసి ఔరా అనిపించింది. అంతేకాదు, గత నెలలో పోర్చుగల్‌లోని లిస్బన్ హాఫ్ మారథాన్‌లో జరిగిన పోటీల్లో ఉ గాండాకు చెందిన స్టార్ లాంగ్ డిస్టెన్స్ రన్నర్ జాకబ్ కిప్లిమో సృష్టించిన రికార్డును ఈ రోబో సులువుగా బద్దలు గొట్టేసింది. ప్రస్తుతం ఈ హ్యూమనాయిడ్ రోబో రన్నింగ్ క్లిప్ ఫుల్ వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, బీజింగ్‌లో 'యిజువాంగ్ హాఫ్ మారథాన్' పేరుతో హ్యూమన్-రోబో జాయింట్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, భద్రతా దృష్ట్యా ఈ పోటీల్లో రోబోలు, మానవ రన్నర్లనకు వేర్వేరు లైన్‌లు కేటాయించారు నిర్వహకులు. రోబోల కోసం కటాఫ్ సమయాన్ని 3 గంటల 40 నిమిషాలుగా నిర్ణయించినట్లు జిన్హువా వార్తా సంస్థ నివేదించింది. ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనల ప్రకారం, రోబోలు రెండు విభాగాల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. కాగా, ఈ పోటీల్లో సుమారు 12 వేల మంది మనుషులు, 100కు పైగా హ్యూమనాయిడ్ రోబోలు




పోటీ పడ్డాయి. విచిత్రం ఏంటంటే, ఈ పోటీలో పాల్గొన్న వారు గమ్యస్థానాన్ని చేరుకోవడానికి 1 గంట 7 నిమిషాల 47 సెకన్ల సమయం పట్టింది. ఇక ఈ రోబో విషయానికొస్తే, చైనాకు చెందిన షెన్‌జెన్ హానర్ స్మార్ట్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ కో లిమిటెడ్ సంస్థ ఈ రోబోను తయారుచేసింది. అంతేకాదు, దీనికి 'ఫ్లాష్' అని నామకరణం చేసింది. ఆదివారం జరిగిన ఈ పోటీల్లో చైనా, జర్మనీ, ఫ్రాన్స్, బ్రెజిల్ దేశాలకు చెందిన 100కు పైగా జట్లు మానవ రన్నర్లతో కలిసి పాల్గొన్నాయి. రోబో స్వయంగా మార్గాన్ని గుర్తించి పరిగెత్తడం కోసం అటానమస్ నావిగేషన్‌ను ఉపయోగించాయి. దాదాపు 40 శాతం జట్లు మెరుగైన ఫలితాల కోసం ఈ విధానాన్నే ఎంచుకున్నాయి. "ఈ కోఎఫీషియంట్ నిబంధన ఉద్దేశ్యం అటానమస్ నావిగేషన్ పరిశోధనలను ప్రోత్సహించడమే. భవిష్యత్తులో హ్యూమనాయిడ్ రోబోలు మన దైనందిన జీవితంలో మరిన్ని రంగాల్లో ఉపయోగపడటానికి ఈ సాంకేతికత పునాదిగా మారుతుంది" అని చైనీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లియాంగ్ లియాంగ్ పేర్కొన్నారు.

# "“మీ సేవ”" కేంద్రాలపై అవినీతి ఆరోపణలు

**మంచిర్యాలప్రతినిధి ఏప్రిల్19(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ప్రజలకు సేవలు అందించాల్సిన “మీ సేవ” కేంద్రాలపై ఇటీవల వెలుగులోకి వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వ సేవలను సులభతరం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు కొంతమంది నిర్వాహకుల వల్ల అవినీతి కేంద్రమాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం వంటి ముఖ్యమైన ప్రభుత్వ విభాగాల్లో పనులు చేయించేందుకు ప్రజల నుండి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. “మాకు అధికారులతో మంచి సంబంధాలు ఉన్నాయి” అనే నమ్మకంతో ప్రజలను మోసం చేసి, వారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లై చేసి, సంబంధిత అధికారులకు లంచాలు ఇచ్చి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఇటీవల మంచిర్యాల పట్టణంలో ఒక “మీ సేవ” కేంద్రంపై ఏసీబీ అధికారులు చేసిన దాడి ఈ వ్యవస్థలో ఉన్న లోపాలను బయటపెట్టింది.ఈఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం కూడా అనేక సందేహాలకు తావిస్తోంది. దరఖాస్తుల ప్రక్రియలో మధ్యవర్తిత్వం పేరుతో భారీగా డబ్బులు చలామణి అవుతున్నాయని ఏసీబీకి సమాచారం అందినట్లు తెలుస్తోంది.ఈసంఘటన తర్వాత జిల్లాలోని కొన్ని “మీ సేవ” నిర్వాహకులు భయాందోళనలకు గురవుతున్నట్లు సమాచారం. అయితే నిపుణులు మాత్రం ఒక కీలక ప్రశ్నను లేవనెత్తుతున్నారు -- “నిజాయితీగా పనిచేసే నిర్వాహకులు ఎందుకు భయపడాలి?”అక్రమాలకు పాల్పడే వారిపైనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేస్తున్నారు.కొంతమంది నిర్వాహకులు స్థానిక చిన్నచిన్న రాజకీయ నాయకులతో,అధికారులతో కుమ్మక్కై ప్రజల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సాధారణ ప్రజలు తమ పనులు త్వరగా పూర్తి కావాలనే ఆత్రంతో ఈ అవినీతి వలలో చిక్కుకుంటున్నారు. ఈపరిస్థితుల్లో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. “మీ సేవ” కేంద్రాలపై నియమిత తనిఖీలు నిర్వహించాలిఅక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజలకు అవగాహన కల్పించి,లంచాలు ఇవ్వకుండా ప్రోత్సహించాలి. ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి.ప్రజలకు సేవ చేయాల్సిన వ్యవస్థలు అవినీతి కూపమండూకాలుగా మారితే ప్రజాస్వామ్యంపై విశ్వాసం దెబ్బతింటుంది.అందుచేత ఈఅంశంపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.మంచిర్యాల జిల్లాలో ఈసమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ప్రజలు కలిసి కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

# విద్యార్థులు క్రమశిక్షణ ఉంటే అన్ని రంగాల్లో రానిస్తారు

**– అనాధ పిల్లలకు ఉచిత విద్యా పాఠశాల యజమాన్యఉదార స్వభావం,**
**– మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం**







**ఖానాపూర్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** సమాజంలో అన్ని దానాల కన్నా విజ్ఞానాన్ని ప్రసాదించే విద్యా దానం గొప్పదని, పేద, అనాధ పిల్లలకు తమ వంతుగా కొందరికి ఉచితంగా విద్యా బోధన చేయటం ప్రైవేట్ పాఠశాల యజమాన్య ఉదార స్వభావమని నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని శ్రీ విశ్వశాంతి గురుకుల విద్యాలయం 22 వ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లాభక్ష లేకుండా, సేవ హృదయంతో పని చేయటం, ప్రతి సంవత్సరం దాదాపు 20 మంది పిల్లలకు ఫ్రీగా చదువు, హాస్టల్, భోజనం వసతి కల్పించటం స్కూల్ నిర్వాహకులు గాడ్వాలే సుభాష్ నిర్ణయం మంచిదని పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాలలో ఫీజు కట్టకపోతే ఇబ్బందులు పెట్టిన వారు ఉన్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే అన్ని రంగాల్లో రానిస్తారని, క్రీడలు కూడ ముఖ్యం అని చెప్పారు. అయితే వివిధ రంగాలలో నిస్వార్థంగా ప్రజోపకరమైన సేవలు అందించిన వారికి పాఠశాల తరుపున వేదికపై ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఎంతో మంది విద్యార్థులకు నవోదయ గురుకుల సీట్లు ఈ పాఠశాల నుంచి అత్యధికంగా వచ్చిన విషయం పలువురు గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన అట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాజిద జమాల్, నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్, బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ అంకం మహేందర్ కౌన్సిలర్ గుమ్ముల అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, గౌర్రె గంగాధర్, జన్నారపు శంకర్, ప్రకాష్, రాజేశ్వర్, విద్యార్థుల తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అన్నదాతకు తీరని కష్టం

**– కొనుగోలు కేంద్రాల్లో తడిసిన శనగలు**



**నేరడిగొండ, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనగ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన శనగలను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో, వర్షానికి పంట తడిసి ముద్దవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అరకొరగా కొనుగోళ్లు.. అన్నదాత విలవిల :** మండల వ్యాప్తంగా సుమారు 5 వేల క్వింటాళ్ల శనగలు కొనుగోలు చేయాల్సి ఉండగా, ప్రభుత్వం కేవలం 1500 గన్నీ సంచులను మాత్రమే పంపి చేతులు దులుపుకుందని రైతులు మండిపడుతున్నారు. సంచుల కొరత సాకుతో కొనుగోళ్లు నిలిపివేయడంతో, వేలాది క్వింటాళ్ల పంట మార్కెట్ యార్డులోనే పేరుకుపోయింది.

**గాలివాన బీభత్సం :** శనివారం రాత్రి వీచిన భారీ ఈదురుగాలులకు శనగ కుప్పలపై కప్పిన టార్పాలిన్లు (తాడిపత్రిలు) ఎగిరిపోయాయి. దీంతో కురిసిన వర్షానికి శనగలు తడిసిపోయి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఇంత జరుగుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల డిమాండ్ :** “రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తుంటే, ప్రభుత్వం మాత్రం కొనుగోళ్లలో జాప్యం చేస్తోంది. వెంటనే సరిపడా గన్నీ సంచులను పంపి, నిలిచిపోయిన శనగ కొనుగోళ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి” అని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# 22 నుంచి ఆర్టీసీ సమ్మె - విజయవంతం చేయాలి

**కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**





**మంచిర్యాల, 19,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22వ తేదీ నుంచి సమ్మెకు దిగనున్నట్లు ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు తెలిపారు. ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని, లేనిపక్షంలో సమ్మెను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఆయన డిమాండ్లను వివరించారు.

ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, వేతన సవరణలు, డ్రైవర్లు--కండక్టర్ల ఉద్యోగ భద్రత, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లలో ప్రభుత్వ మేనిఫెస్టో హామీల అమలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2017 నుంచి బకాయి ఉన్న అలవెన్సులు మరియు ఫ్రింజ్ బెనిఫిట్స్ చెల్లింపు, 2021 వేతన సవరణను 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయడం, 2025 వేతన సవరణను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అమలు చేయడం ఉన్నాయి. అలాగే సంస్థ అభివృద్ధి కోసం కొత్త బస్సులను కొనుగోలు చేయడం, సంస్థ అప్పులను ప్రభుత్వం స్వీకరించి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇవ్వడం వంటి అంశాలు కూడా ఉన్నాయి. అదనంగా అవుట్‌సోర్సింగ్ నియామకాల రద్దు, ఖాళీల భర్తీ, ప్రమోషన్లు ఇవ్వడం, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిల చెల్లింపు, మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడం, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం, 2019 సమ్మె సమయంలో నమోదు చేసిన కేసులను ఎత్తివేయడం వంటి డిమాండ్లు కూడా ఉంచారు. మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, జీరో టికెట్ స్థానంలో స్మార్ట్ కార్డు విధానం అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు కలిందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, ముస్కె సమ్మయ్య, ఎస్‌కే బాజీ సైదా, ఇప్పకాయల లింగయ్య, కొట్టె కిషన్ రావు, జాడి పోష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ నాయకులు కన్నూరు లక్ష్మయ్య, మామిడిపల్లి శ్రీనివాస్, రాజేశం, తేనీ తిరుపతి, శ్రీనివాసులు, జ్యోతి, అనుషా, ప్రభావతి తదితరులు హాజరయ్యారు.

# మంచిర్యాల ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ప్రారంభం






**వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సేవా కార్యక్రమం**

**మంచిర్యాల, 19, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కీ.శే. శ్రీ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాల కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్, బెల్లంపల్లి చౌరస్తా, మార్కెట్ ప్రాంతం, ఐబీ చౌరస్తా, హమాలివాడ, ఓవర్ బ్రిడ్జి, ఫ్లడ్ కాలనీ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ తదితర ప్రాంతాల్లో చలివేంద్రాల కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తాగు నీరు అందుబాటులో ఉంచారు. ఈ చలివేంద్రాలను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి సమస్యలు లేకుండా చూడటం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతానికి సలాం కొడుతున్న కార్పొరేషన్!

**- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు - ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ ముప్పు**

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్లాస్టిక్ వినియోగం నియంత్రణ పూర్తిగా విఫలమైందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.ప్రభుత్వం స్పష్టంగా125 మైక్రాన్‌లకు తక్కువ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేధించినప్పటికీ,స్థానిక వ్యాపార సంస్థలు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా నిబంధనలను ఉల్లంఘిస్తూ తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నాయి.ఈపరిస్థితి పర్యావరణానికే కాకుండా ప్రజల ఆరోగ్యానికీ తీవ్రమైన ముప్పుగా మారుతోంది. ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆహార పదార్థాల్లో విషపదార్థాలు కలిసే ప్రమాదం ఉందని,75 మైక్రాన్ కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేధించిది.2021 నుంచి 120 మైక్రాన్ కన్నా తక్కువ క్యారీ బ్యాగులు మాత్రమే వినియోగించాలి. మందంగా ఉన్న ప్లాస్టిక్ 120 మైక్రాన్ మాత్రమే కొంతవరకు అనుమతి ప్రభుత్వం ఇచ్చింది.అవి రీసైకిల్ చేయడం సులభం.ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు ప్రధాన చట్టం.తయారీ, నిల్వ,రీసైక్లింగ్ అన్నింటిని నియంత్రిస్తుంది.ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అమెండ్మెంట్ నిబంధనల 2021ప్రకారం సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై కఠిన నిషేధం తీసుకొచ్చింది.

పలుచటి ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా నిషేదించింది.ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం పర్యావరణ రక్షణకు ప్రధాన చట్టం దీనిలో భాగంగా ప్లాస్టిక్ నిబంధనలు అమలు చేయాలి. దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకా శాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ,సంబంధిత అధికారులు ప్లాస్టిక్ వినేయోగం పై నియంత్రణ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్‌లోని ఎన్విరాన్మెంట్ ఇంజనీర్,సానిటరీ ఇన్స్పెక్టర్ వంటి కీలక అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యాపార సంస్థలపై తనిఖీలు నిర్వహించడం,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం, హెచ్చరికలు జారీ చేయడం వంటి చర్యలు కనిపించకపోవడం ఈ విమర్శలకు బలం చేకూరుస్తోంది. కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి ఈఅంశంపై వ్యవస్థీకృత చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో కూడా అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి.పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అనేది అత్యవసరమైనప్పటికీ, అలాంటి చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శిస్తున్నారు. గతంలో మంచిర్యాల పురపాలక సంఘంలో పనిచేసిన కమిషనర్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణపై కఠిన చర్యలు తీసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. వ్యాపార సంస్థలపై తనిఖీలు, జరిమానాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించగలిగారు.కానీ ప్రస్తుతం ఆ స్థాయి చురుకుదనం కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుతం కొనసాగుతున్న నిర్లక్ష్యం వల్ల నగరం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం,కాలుష్యం పెరగడం,ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదు---ప్రజల ప్రాణాలతో చెలగాటం అనే భావన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు మేల్కొని కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం,నిబంధనలు ఉల్లంఘించే వ్యాపార సంస్థలపై జరిమానాలు విధించడం,ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యను నియంత్రించడం సాధ్యమవుతుంది. లేనిపక్షంలో “ప్లాస్టిక్ భూతం” క్రమంగా ప్రజల ఆరోగ్యాన్ని, నగర భవిష్యత్తును మింగేసే ప్రమాదం తప్పదని స్పష్టంగా కనిపిస్తోంది.

# పచ్చని చెట్లు... నినాదమేనా? అమలులో శూన్యం!

**- సుందరీకరణకు మొక్కలు నాటినా సంరక్షణలో నిర్లక్ష్యం - పాత బోర్డులు, జరిమానా హెచ్చరికలు కాగితాలకే పరిమితం**








**మంచిర్యాల, 19,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** “పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు” అంటూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన బోర్డులు పట్టణంలో అనేక చోట్ల కనిపిస్తున్నాయి. అయితే ఆ నినాదం అమలులో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. చెట్లు నాటడమే గానీ, వాటి సంరక్షణపై దృష్టి లేకపోవడంతో అవి వాడిపోయి ఎండిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపుదిద్దుకున్నప్పటికీ, ఇంకా పలుచోట్ల పాత “పురపాలక సంఘం” బోర్డులే దర్శనమిస్తున్నాయి. మరోవైపు “ప్లాస్టిక్ మరియు చెత్త నిషేధం -- ఉల్లంఘిస్తే రూ.500 నుంచి రూ.5,000 వరకు జరిమానా” అంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా, అవి కేవలం చూపు కోసమే అన్నట్లుగా పరిస్థితి ఉంది. పట్టణంలో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోవడం ఈ నిర్లక్ష్యానికి నిదర్శనం. పట్టణ సుందరీకరణ పేరుతో ప్రధాన రహదారుల మధ్య డివైడర్లు ఏర్పాటు చేసి, పూల మొక్కలు, అలంకార మొక్కలు నాటారు. ముఖ్యంగా గరిమెళ్ల ఓవర్ బ్రిడ్జి నుంచి గోదావరి రోడ్డువరకు ఏర్పాటు చేసిన డివైడర్లు ఒకప్పుడు ఆకర్షణీయంగా కనిపించేవి. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సంరక్షణ లోపం, నిర్లక్ష్యం కారణంగా ఎక్కువ శాతం మొక్కలు వాడిపోయాయి. ఇంకా కొంతమంది వ్యాపారస్తులు అనుమతులు లేకుండా డివైడర్లపై బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రజలు ఒకవైపు నుంచి మరోవైపు వెళ్లేందుకు డివైడర్ల మీదుగా నడవడం వల్ల మొక్కలు నలిగిపోతున్నాయి. వైన్స్, కిరాణా దుకాణాలు తదితర వ్యాపార కార్యకలాపాల కారణంగా ఆ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం కూడా గమనార్హం. చెత్త వేయకుండా జరిమానాలు విధిస్తామని హెచ్చరికలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థానికులు కూడా బాధ్యతగా వ్యవహరించకపోవడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. దీంతో “పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు” అనే నినాదం కేవలం మాటలకే పరిమితమైందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులకు ఎవరు బాధ్యులనే ప్రశ్న తలెత్తుతోంది. మున్సిపల్ అధికారులు పర్యవేక్షణలో విఫలమయ్యారా? లేక ప్రజల నిర్లక్ష్యమే కారణమా? అన్న చర్చ సాగుతోంది. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం మేలుకొని సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతి లేకుండా బోర్డులు ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, కొత్తగా మొక్కలు నాటి వాటిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మేయర్ ధర్ని మధుకర్, కమిషనర్ జి. అన్వేష్ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ, ఇలాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు పొందే అవకాశముందని ప్రజలు భావిస్తున్నారు. మరి ఈ అంశాలపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఈనెల 24న హిందూ సమ్మేళనానికి పిలుపు

**హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** ఈ నెల 24న సాయంత్రం 4 గంటలకు ప్రేమల గార్డెన్‌లో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు భోనగిరి సతీష్ బాబు తెలిపారు. శనివారం కరపత్రాలను విడుదల చేస్తూ హిందూ బంధువులంతా కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. ముఖ్య అతిథిగా కామాఖ్య దేవస్థానం ప్రధాన అర్చకులు భవానీ స్వామీజీ, ప్రధాన వక్తగా సౌమిత్రి లక్షణాచార్య హాజరవుతారని తెలిపారు. మాజీ మార్కెట్ చైర్మన్ గందం శ్రీనివాస్ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యత కోసం అందరూ తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాంద్రే విశాల్, ప్రధాన కార్యదర్శి ఆకుల సంతోష్, ఆర్ఎస్ఎస్ నాగుల శ్రీనివాస్, ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్‌లో చేరిక

**మంచిర్యాలలో రాజకీయ మార్పులు**





**మంచిర్యాల, 19, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47వ డివిజన్‌కు చెందిన బిజెపి పార్టీ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ చిర్ర గౌరీ ప్రియ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆమెకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ఆమె కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గాదె సత్యం, నాయకులు జూపాక సుధీర్, ముత్యాల వెంకటకృష్ణ గార్లు, మహిళా నాయకురాలు రాజమణి గారు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు నీడన హెచ్ పీ గ్యాస్ బుడ్డిల పంపిణి

**– పట్టించుకోని జిల్లా అధికారులు**
**– ఖానాపూర్‌లో డీలర్ నియమించాలి**





**ఖానాపూర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** దేశంలోనే అతి పెద్ద గ్యాస్ కంపెనీ అయిన హెచ్‌పీ కంపెనీ సేవలు వినియోగ దారులకు ఇబ్బందికరంగా మారింది. కనీసం ఆ కంపెనీకి ఒక ఆఫిస్ రూమ్ కూడ లేని పరిస్థితి ఉంది. ఒక చెట్టు నీడన సిలెండర్ ఇవ్వటంతో కస్టమర్లు తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో హెచ్ పీ గ్యాస్ వినియోగదారులు గ్యాస్ బుడ్డి కావాలంటే ఎండలో నిలబడి వేచి చూడవలసిందే.. గతంలో నిర్మల్ నుండి హెచ్పీ డీలర్ వచ్చి సిలెండర్ లు ఇచ్చే వారు, వారి స్థానంలో కడెం కు చెందిన వారు వచ్చి సిలెండర్ బుడ్డిలు ఇస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర ఒక చెట్టు కింద సిలెండర్ లు పంపిణి చేయటం గమనార్హం. సిలెండర్ బుక్ చేసుకున్న వారు మార్కెట్ యార్డ్ వద్దకు వచ్చి, బుక్ చేసుకున్న సిలెండర్ రాకపోవటంతో ఎంతో దూరం నుండి ఆటోలో వచ్చిన వారు తిరిగి ఇంటికి నిరుత్సాహంగా వెళుతున్నారు. ఒక బుక్ చేసుకున్న సిలెండర్ సకాలంలో రావటం లేదని వినియోగదారులు వాపోతున్నారు. మరో వైపు కనీసం ఆఫిస్ కూడ లేదని, ఇలా చెట్టు కింద సిలెండర్ ఇవ్వటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రం అయిన ఖానాపూర్‌లో కొత్తగ హెచ్‌పీ డీలర్‌ను నియమించాలని కోరుతున్నారు.

# రైతులు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దు

**త్వరలో ఉట్నూర్ ఇంద్రవెల్లిలో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**ఉట్నూర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కృషితో మార్క్ ఫెడ్ ద్వారా ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని అదిలాబాద్ డిసిసిబి డైరెక్టర్ ఎస్పి రెడ్డి ఆదివారం విలేకరులతో తెలిపారు. యాసంగి పంటలో రైతులు పండించిన మక్కజొన్న ధాన్యాన్ని ప్రైవేట్ లో తక్కువ ధరకు అమ్మి నష్టపోకుండా త్వరలో ప్రారంభమయ్యే మక్కజొన్న కేంద్రాలకు విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. త్వరలోప్రారంభమయ్యే మొక్కజొన్న కేం ద్రాల ద్వారా మొక్కజొన్న క్వింటాల్‌కు 2,400 మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని డిసిసిబి డైరెక్టర్ సామ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రైతులు ప్రైవేట్ లో తక్కువ ధరకు విక్రయించి నష్టపోకూడదని ఆయన కోరారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే కేంద్రాల్లో రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యాన్ని విక్రయించుకొని లబ్ధి పొందాలని డైరెక్టర్ ఎస్పి రెడ్డి రైతులకు కోరారు. త్వరలోనే ఈ కేంద్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 20న జిల్లావ్యాప్తంగా "రైతు నేస్తం" కార్యక్రమం

గద్వాల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలోని రైతులకు ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడం,ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నేరుగా అందించడమే లక్ష్యంగా ఈనెల 20వ,తేదీ మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లావ్యాప్తంగా అన్ని రైతు వేదికలలో "రైతు నేస్తం"కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా వ్యవసాయ శాఖాధికారి వీరప్ప ఆదివారం ఒక



ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి రెండో విడత"రైతు భరోసా"నిధులను బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా భూసార పరీక్షల ప్రాముఖ్యత, సాయిల్ హెల్త్ వాలంటీర్ల ద్వారా రైతులకు అందే సేవలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.రైతుల సమగ్ర సమాచారం,డిజిటల్ గుర్తింపు మరియు ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఉపయోగపడే 'అగ్రి స్టాక్ – ఫార్మర్స్ రిజిస్ట్రీ'నమోదు ప్రక్రియపై కూడా వివరాలు అందించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులందరూ తమ సమీప రైతు వేదికలకు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజ్ఞప్తి చేశారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కి గొడుగుల వితరణ

మల్దకల్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి): ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి మండల పరిధిలోని బూడిదపాడు గ్రామానికి చెందిన రాజు దంపతులు ఐదు గొడుగులను బహూకరించారు.ఆదివారం రాత్రి దేవాలయ ఆవరణలో పల్లకి సేవ రథోత్సవ కార్యక్రమం నిర్వహించిన రాజు దంపతులు వారు బహూకరించిన గొడుగులను స్వామివారికి సేవలో వినియోగించారు. అనంతరం స్వామికి ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు సమక్షంలో అందజేసి పూజలు నిర్వహించారు ఈ



సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మజ్జిగ కేంద్రాలతో... ప్రజలకు ఉపశమనం

-

అచ్చంపేట ఏప్రిల్ (19 ప్రజాజ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో టిఎన్జిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన,మజ్జిగ కేంద్రాల వల్ల ప్రజలకు ఉపశమనం లభిస్తుందని, ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం అచ్చంపేట పట్టణ కేంద్రం నెహ్రూ చేవస్తా వద్ద టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ఆ సంఘం ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ రిబ్బన్సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాల నేపథ్యంలో అచ్చంపేట పట్టణ కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చే, వివిధ గ్రామాల ప్రజలకు ఇలాంటి చలివేంద్రాల




ద్వారా దాహార్తిని తీర్చుకోవడం ద్వారా ఉపశమనం లభిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి చలివేంద్రాలని సుదూర ప్రాంతాలకు వెళ్లి వచ్చిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామనాథం, సంఘం ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఈనాడు పేపర్ విలేకర్ మామిడి పండ్ల ఈశ్వర్

- తండ్రి నాగయ్య మృతి దేహానికి నివాళి అర్పించిన
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు
- దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డీ

కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి కోడేరు మండల ఈనాడు పేపర్ విలేకర్ మామిడి పండ్ల ఈశ్వర్ తండ్రి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డీకి సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే ఈశ్వర్ నివాసం దగ్గరకు వచ్చి నాగయ్య గారి మృతి దేహానికి నివాళి అర్పించారు, అనంతరం నాగయ్య కుటుంబ సభ్యులను రఘువర్దన్ రెడ్డీ గ్రామ ఉపసర్పంచి మాసయ్య సీనియర్ జర్నలిస్ట్ లాలయ్య గ్రామ అధ్యక్షులు శ్రీశైలం సాయి బాబు ఎస్సీ కాలనీ వాసులు ఉన్నారు.



## జిల్లాను బాల్య వివాహ రహితంగా మార్చడమే లక్ష్యం

- - అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలపై విజిలెన్స్ డే
- - జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు
- - రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలను నివారించేందుకు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా యంత్రాంగంతో కలిసి ఆదివారం విజిలెన్స్ దేగా పాటించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల నివారణ అధికారులు, ఆశా యూనిట్లు పాల్గొని, జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీలు, పాఠశాలలు, మత పెద్దలతో కలిసి పలు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మందితో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించారు. వివాహాల సీజన్ ప్రారంభమయ్యే ఈ సమయంలో ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ తామస్ మాట్లాడారు, "బాల్య వివాహం హేయమైన నేరం. అక్షయ తృతీయ వంటి పవిత్ర మాసంలో బాల్య వివాహాలకు పాల్పడటం అస్సలు సహించం" అని స్పష్టం చేశారు. ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, సమాచారం అందించడం పెరిగిందని తెలిపారు. 2030 నాటికి జిల్లాను బాల్య వివాహ రహితంగా






మార్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' నెట్‌వర్క్‌లో భాగస్వామ్య సంస్థగా పనిచేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా 250కి పైగా ఎన్జీవోలు ఈ నెట్‌వర్క్‌లో భాగమై బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నాయన్నారు. బాల్య వివాహాలు అధికంగా ఉన్న 450కి పైగా జిల్లాల్లో ప్రచారం కొనసాగుతోందనీ, ఇప్పటివరకు ఐదు లక్షలకు పైగా బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు వెల్లడించారు. బాల్య వివాహాలో పాల్గొనే వారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించవచ్చునని తెలిపారు. వధువు కుటుంబ సభ్యులు, పెళ్లి ఏర్పాట్లలో పాల్గొనేవారు, పూజారులు, వంటవారు, అలంకరణ నిపుణులు, కళ్యాణ మండప యజమానులు కూడా నేరంలో భాగస్వాములుగా పరిగణించబడతారని స్పష్టం చేశారు.

## సక్షమ్ సంస్థ ద్వారా దివ్యాంగుడికి టీ స్టాల్

-దివ్యాంగులు ఆర్థికంగా స్థిరపడాలన్నదే సక్షమ్ తెలంగాణ సంస్థ లక్ష్యం

-సక్షమ్ తెలంగాణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దయాకర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి): దివ్యాంగులు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిరపడాలన్న ఉద్దేశంతో సక్షమ్ తెలంగాణ సంస్థ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది ఉపాధి కల్పించడం జరిగిందని సక్షమ్ తెలంగాణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దయాకర్ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ లో ఒక భాగమైన సక్షమ్ తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో మఖ్తల్ పట్టణానికి చెందిన




ఆంజనేయులు అనే దివ్యాంగుడికి టీ స్టాల్ కొరకు సంబంధించిన పరికరాలను వస్తువులను సంస్థ ద్వారా నూతనంగా పెట్టించినటువంటి టీ స్టాల్ ను సక్షమ్ సంస్థ జాతీయ,రాష్ట్ర సభ్యులు దివ్యాంగుడి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఇట్టి ఉపాధి కల్పనా కేంద్రం టీ స్టాల్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సక్షమ్ సంస్థ అఖిల భారతీయ కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షులు దయాకర్ తోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సక్షమ్ తెలంగాణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ సక్షమ్ సంస్థ అన్ని రకాల దివ్యాంగులకు అవసరమైన సేవలు చేస్తూ వారి అభివృద్ధి కోసం పనిచేస్తుందని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది దివ్యాంగులకు ఉపాధి కల్పించడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మఖ్తల్ పట్టణానికి చెందిన ఆంజనేయులు అనే దివ్యాంగుడికి ఉపాధి కల్పన చేయుటకు కొంతవరకు వస్తువు రూపాన సహకరించి వాళ్ళ జీవనోపాధికి ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో టీ స్టాల్ ను పెట్టించడం జరిగిందని తెలిపారు. టీ స్టాల్ పెట్టించడం ద్వారా ఆయన కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చిందేందుకు అవకాశం ఉందన్నారు. మఖ్తల్ పట్టణానికి చెందిన దివ్యాంగుడైన ఆంజనేయులు ఆర్థికంగా అభివృద్ధి చెల్లి ఎందుకు టీ స్టాల్ ను పెట్టించడం చాలా సంతోషంగా ఉందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ తెలంగాణ ప్రాంత సంరక్షకులు డాక్టర్ వేద ప్రకాష్,సక్షమ్ సెక్రెటరీ విక్రమ్, కావలి వెంకటేష్, తిరుపతి శ్రీనివాస్, కిరణ్, నవీన్, కురువ లింగం, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో స్కాలర్స్ కళాశాలకి మరోసారి ఉత్తమ ర్యాంకులు

- ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి): ప్రతి ఏటా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడం స్కాలర్స్ కళాశాల ప్రత్యేకతగా నిలుస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. ఇటీవల విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో, ఆయన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 1991లో కళాశాలకు ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకువచ్చినట్లు తెలిపారు. కళాశాల యాజమాన్యం డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి తమ తమ సబ్జెక్టుల్లో నైపుణ్యంతో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. తమ విజయాలకు కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. అలాగే నీట్, ఐఐటి, జెఈఈ, ఎన్ఐటి వంటి




పోటీ పరీక్షల్లో కూడా ప్రతిభ కనబరచి కళాశాలకే కాకుండా వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ద్వితీయ సంవత్సరం బైపీసీ మహాలక్ష్మి (993), ప్రథమ సంవత్సరం బైపీసీ పల్లవి (437), నిమ్రా అఫ్సాన్ (437), ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నర్మద (992), ప్రథమ సంవత్సరం ఎంపీసీ బన్నీ (463) మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, సీనియర్ నాయకులు నందిమల్ల రామ్, మణిగిల్ల బాల్‌రాజు, సిరివాటి సురేష్, యుగంధర్ రెడ్డి, రామ్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమిని మీకు తెలవకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే

చట్టపరంగా లీగల్ పరంగా అధికారులను శిక్షించే చట్టం ఉన్నది

వేలాది రైతన్నలు తెలుసుకోవాలి

కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాల రైతులకు రైతన్నలకు భూ సమస్యలు పరిష్కారం కొరకు ఆఫీసుల చుట్టూ పదేపదే తిరిగి అలసిపోయి ఉన్న రైతన్నలు మేల్కొండి.

మీ భూమిని మీకు తెలువకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే చట్ట పరంగా లీగల్ ప్రకారంగా అధికారులను శిక్షించే చట్టం ఉన్నది రైతులు తెలుసుకోవాలి. విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు.తప్పు చేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు.రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు విషయంలో ఒక్కరి భూమి మరొక్కరి 1బి ఆడంగల్ మంజూరు చేస్తే ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు ROR చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు.




సంబంధిత తహసిల్దార్ గారికి అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి) మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు రైతులు ఫిర్యాదు చేయవచ్చు పై అధికారులు చర్యలు తీసుకొనక పోతే. స్థానికంగా ఉండే కోర్టులో ఆపిల్ చేసుకోవచ్చు రైతులు. తదుపరి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు క్రిమిల్ అప్పీల్ నెం 1837/2019 కింద శిక్షకు అర్హులు.తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. చట్టాలు సుప్రీంకోర్టు తీర్పులు రైతుల పక్షాన ఉన్నది. భూమికి సంబంధించిన పై అధికారుల అనుమతి అవసరం ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది.మీ భూమి ఇతరుల పేరు మీదికి మారిందని.ఎ ఒక్కరు.టెంక్షన్ పడకూడదనే రైతన్నలు రాష్ట్రమంతా ఆలోచన చేయాలి.నేను నా పోన్లో ఉన్న 25 వాట్సప్ గ్రూప్ మెంబర్స్‌కి.ఈమెసేజ్.పంపుతున్నాను.మీరు ఒక్కొక్కరు 200 మంది వాట్సప్ మెంబర్స్‌కు పంపితే 185000 మందికి ఈ విషయం తెలుస్తుంది వేలాది మంది రైతులు భూ సమస్యలో ఉన్న రైతులను మేలు చేసిన వాళ్ళం అవుతారు.

## జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నిక లకు సంబంధించి రంగం సిద్ధం

కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నీ అనుకూలించినట్లయితే మే నెలలోనే ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. 10.07.2025 నుంచి 05.02.2026 వరకు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన జాబితాలో నియోజకవర్గాల్లోని అదనపు ఓటర్ల వివరాలను మండలాల వారీగా గుర్తించి, వాటిని సంబంధిత పంచాయతీ పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న జాబితాలకు



జత చేయాలని హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లను ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.వీటి ఆధారంగా ఎంపీటీసీ జడ్పీటీసీల పరిధిలోని గ్రామ పంచాయతీలు పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలను రూపొందించాలని తాజాగా ఉత్తర్వులను జారీ చేసింది. ఈ జాబితాలను జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ధ్రువీకరణ అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) యూజర్ మాన్యువల్ సూచనల ప్రకారం పోలింగ్ సెంటర్లకు అనుసంధానించాలని పేర్కొంది. ఆ డేటాలో ఏవైనా తేడాలున్నట్లు గమనిస్తే వాటిని ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని ఎస్ఈసీ సూచించింది. వాటిని ఆమోదించిన తర్వాత ముసాయిదా జాబితాలను గ్రామాల వారీగా విడుదల చేయనున్నారు. అభ్యంతరాలు సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని తుది జాబితాను విడుదల చేస్తారు. ఆ తర్వాత పోలింగ్ సెంటర్లు బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లను చేయనున్నారు.ఎంపీటీసీ జడ్పీటీసీలకు చివరిసారిగా 2019 మే 6, 10, 14వ తేదీల్లో ఎన్నికలు జరగ్గా వెంటనే రిజల్ట్స్ ప్రకటించారు. జూన్‌లో ఎంపీపీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్లను ఎన్నుకున్నారు గత ఏడాది జూన్ నెలతో వారి పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోంది వాస్తవానికి రెండు దశల్లో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా నామినేషన్ల స్వీకరణ మొదలైంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అక్టోబరు 9వ తేదీన హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అనుమతితో గ్రామ పంచాయతీలు పురపాలక సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. రిజర్వేషన్ల విధానాన్ని ప్రకటించిన అనంతరం దానికి అనుగుణంగా ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సైతం హైకోర్టు అనుమతితో మే నెలలో నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం.

## జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నిక లకు సంబంధించి రంగం సిద్ధం

కొల్లాపూర్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నీ అనుకూలించినట్లయితే మే నెలలోనే ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. 10.07.2025 నుంచి 05.02.2026 వరకు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన జాబితాలో నియోజకవర్గాల్లోని అదనపు ఓటర్ల వివరాలను మండలాల వారీగా గుర్తించి, వాటిని సంబంధిత పంచాయతీ పోలింగ్ కేంద్రాల వారీగా ఉన్న జాబితాలకు జత చేయాలని హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లను ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.వీటి ఆధారంగా ఎంపీటీసీ జడ్పీటీసీల పరిధిలోని గ్రామ పంచాయతీలు పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలను రూపొందించాలని తాజాగా





ఉత్తర్వులను జారీ చేసింది. ఈ జాబితాలను జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ధ్రువీకరణ అనంతరం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) యూజర్ మాన్యువల్ సూచనల ప్రకారం పోలింగ్ సెంటర్లకు అనుసంధానించాలని పేర్కొంది. ఆ డేటాలో ఏవైనా తేడాలున్నట్లు గమనిస్తే వాటిని ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని ఎస్ఈసీ సూచించింది. వాటిని ఆమోదించిన తర్వాత ముసాయిదా జాబితాలను గ్రామాల వారీగా విడుదల చేయనున్నారు. అభ్యంతరాలు సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకొని తుది జాబితాను విడుదల చేస్తారు. ఆ తర్వాత పోలింగ్ సెంటర్లు బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లను చేయనున్నారు.ఎంపీటీసీ జడ్పీటీసీలకు చివరిసారిగా 2019 మే 6, 10, 14వ తేదీల్లో ఎన్నికలు జరగ్గా వెంటనే రిజల్ట్స్ ప్రకటించారు. జూన్‌లో ఎంపీపీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్లను ఎన్నుకున్నారు గత ఏడాది జూన్ నెలతో వారి పదవీ కాలం ముగిసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తోంది వాస్తవానికి రెండు దశల్లో జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా నామినేషన్ల స్వీకరణ మొదలైంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అక్టోబరు 9వ తేదీన హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నిలిచిపోయింది. ఆ తర్వాత రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అనుమతితో గ్రామ పంచాయతీలు పురపాలక సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. రిజర్వేషన్ల విధానాన్ని ప్రకటించిన అనంతరం దానికి అనుగుణంగా ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు సైతం హైకోర్టు అనుమతితో మే నెలలో నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా సమాచారం.

## మైనర్ బాలికకు మాయమాటలు.. నగదు, బంగారంతో ఉడాయించిన విద్యార్థులు

**- ఇద్దరు ఇంటర్ విద్యార్థులపై కేసు నమోదు**




**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికను నమ్మించి, ఇంట్లోని నగదు, బంగారంతో ఉడాయించిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులపై చెన్నారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఒక తండాకు చెందిన మైనర్ బాలిక (8వ తరగతి) నివాసానికి, ఈ నెల 12వ తేదీన పక్క గ్రామానికి చెందిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు వెళ్లారు. వారిలో ఒక విద్యార్థి సదరు బాలికకు నిన్ను ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటాను అంటూ మాయమాటలు చెప్పి నమ్మించాడు.బాలికను మాటల్లో పెట్టి, ఆమె ఇంట్లో ఉన్న రూ. 3 లక్షల విలువైన 2 తులాల బంగారు గొలుసుతో పాటు రూ. 50 వేల నగదును దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలు జరిగిన విషయాన్ని గమనించి ఫిర్యాదు చేయడంతో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలు




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతకుంట్ల సదానందం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి దళితుల పక్షాన బలమైన గొంతుకై నిలుస్తున్నారని దళితుల సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న యువ నాయకునికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, బిసి నాయకులు అనిల్, మధు మరియు దళిత సంఘ సీనియర్ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర నాయకులు లింగాల రామయ్య, సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య, ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, నాయకులు చింతకుంట్ల రాము, చింతకుంట్ల సాయి,లింగాల సాగర్, లింగాల సుశాంత్, కొలుగూరి శ్రీకాంత్, కొలుగూరి సుమన్, చింతకుంట్ల కృష్ణ, తుంగ పిండి శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాట్రపల్లి సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి




**రాయపర్తి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కర్నే (మేర) సోమయ్య కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్పు పలికారు. ఈ కార్యక్రమంలోగ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ఘన హిందూ సమ్మేళనం

- హిందుత్వమే భారతానికి బలం
- గడవ లోపల కులం గడప దాటితో హిందువులం
- హిందూ సమ్మేళన అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్






**తరిగొప్పుల ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల కేంద్రం శ్రీ రాజరాజేశ్వర కాన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్తలు రమేష్ గిరి మహారాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్న వేళ, దానికి ప్రధాన కారణం హిందుత్వమే అని పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలంటే ప్రతి ఒక్కరూ ఆచార వ్యవహారాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే హిందూ సమ్మేళనం అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ వాసు మాట్లాడుతూ, దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమగ్రంగా దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలంటే హిందువుల ఐక్యత ఎంతో అవసరం. హిందూ ఐక్యతే దేశ శక్తి, సంస్కృతి పరిరక్షణే మన బాధ్యత" అని హైలెట్ చేశారు. ఇదే సందర్భంగా ప్రముఖ వక్తలు రమేష్ గిరి మహారాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణిని శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. హిందూ సమాజంలో గౌరవభావం, ఏకత్వం, స్వధర్మం పట్ల అంకితభావం, సేవాగుణం వంటి విలువలను పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది ఈ కార్యక్రమం లో హిందువులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు.

# పరశురామ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ




**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో పరశురామ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారంగా ప్రసిద్ధి చెందిన పరశురాముడు మహా పాండిత్యం, మాతృభక్తి, ధర్మనిష్ఠలకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వక్తలు తెలిపారు. రేణుక ఎల్లమ్మ తల్లి, జమదగ్ని మహర్షుల పుత్రుడైన ఆయన అనేక విద్యలను అభ్యసించి, గురువుగా ఎన్నో మందికి బోధించినట్లు పేర్కొన్నారు.పురాణాల ప్రకారం వైశాఖ శుద్ధ తదియ నాడు అవతరించిన పరశురాముడు సప్త చిరంజీవుల్లో ఒకడిగా ప్రసిద్ధి చెందాడు.భవిష్యత్తులో కల్కి అవతారానికి గురువుగా వ్యవహరించనున్నాడని విశ్వాసం. పరశురాముడు క్షత్రియుల అధర్మాన్ని నిర్మూలించి, చివరికి గెలిచిన భూములను కశ్యప మహర్షికి దానం చేసినట్లు వివరించారు.కేరళ ప్రాంతం సముద్రం నుండి వెలికి తీయబడిందన్న విశ్వాసం కూడా పరశురాముడితో అనుసంధానమై ఉంది.అలాగే శబరిమల అయ్యప్ప సహా అనేక ధర్మశాస్త్ర ఆలయాలను ఆయన నిర్మించాడని భక్తులు నమ్ముతారు. కర్ణాటక పశ్చిమ కనుమలలో ఉన్న ఉడిపి, కొల్లూర, గోకర్ణ, సుబ్రహ్మణ్య, శంకరనారాయణ, కుంబాసి, కోటేశ్వర వంటి క్షేత్రాలను పరశురామ క్షేత్రాలుగా పరిగణిస్తారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు దేవర విష్ణువర్ధన్ రెడ్డి, తోట పవన్ కుమార్, మోతుకూరి రామేశ్వరరావు, వల్లూరి పవన్ కుమార్, గంగు ఉపేంద్ర శర్మ, గంగు మణికంఠ శర్మ, మాడిశెట్టి చంద్రశేఖర్, శ్రీనివాస్, భక్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.మహిళా సేవా సమితి కార్యకర్తలు మాధవి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను నిర్వహించారు. ఈ వేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొని పరశురాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి పారవశ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా భద్రకాళీ దేవస్థానంలో కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





- **ఏప్రిల్ 19 నుంచి 30 వరకు వైభవంగా ఉత్సవాలు**
- **ధ్వజారోహణతో ప్రారంభం**

**హనుమకొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :**
కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా ప్రసిద్ధి చెందిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఏప్రిల్ 19 నుండి 30 వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అర్చకులు ఉత్సవాంగీకార ప్రార్థనలు నిర్వహించి శ్రీకారం చుట్టారు.గణపతి పూజ, పుణ్యహవాచనం, నాంది, బ్రహ్మకూర్చహోమం, వాస్తుయాగం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాసం వంటి పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఉదయం గణపతి సేవ, సాయంత్రం సుబ్రహ్మణ్య సేవతో అంకురార్పణ పూర్తయింది.ఈ ఉత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నిర్మించిన జర్మన్ పెండాల్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ నిర్మాణానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి రూ.10 లక్షల విరాళం అందించారు. దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సిరికొండ మధుసూదనాచారి, డా. గౌరిశంకర్, డా. వేములవాడ మదన్మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వందలాది భక్తులు మేళతాళాలతో పాల్గొని అమ్మవారికి పట్టుచీరలు, పూజా సామగ్రి సమర్పించారు.సాయంత్రం సుబ్రహ్మణ్య సేవను ప్రముఖ న్యాయవాదులు మరియు భక్తుల సహకారంతో నిర్వహించారు. భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, త్రాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదం వంటి సౌకర్యాలు కల్పించారు.సోమవారం ఉదయం 11 గంటలకు ధ్వజారోహణంతో 10 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభ మవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. భక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృప పొందాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి రామాల సునీత విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు

# స్వీయ నియంత్రణ తప్పనిసరి

- నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు
- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోండి
- రెవెన్యూ,హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రోడ్డు భద్రత అందరి బాధ్యత • మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు
- అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయద్దు
- పంచాయతీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార,పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులో ఉన్న ఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు."అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై, అవగాహన కల్పించేలా చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారుడు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,డ్రైవింగ్ చేయడంలో నిర్లక్షం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు.పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమేనని,ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని,మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..అతి వేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయద్దని,మితి మీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్ టేక్ చేసే సమయంలో కచ్చితంగా కుడి వైపు నుండి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశ వ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ, పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న సోద



**పరకాల, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ కాంగ్రెస్ పార్టీ టీపిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కోకన్వీనర్ ఇ.వి శ్రీనివాస్ సోదరుడు సతీష్ కుమార్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, ఏ.రవీందర్, షైన్ స్కూల్ అధినేత కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ బండి సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగల్లు శివారులో రోడ్డు ప్రమాదం..

**వ్యక్తికి తీవ్ర గాయాలు..**



**పర్వతగిరి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం ఏనుగల్లు శివారు మాల్యా తండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం, ఏనుగల్లు గ్రామానికి చెందిన ధోని సదయ్య (45) తన పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా, బైక్ అదుపు తప్పి మాల్యా తండ సమీపంలో కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు కాగా, అక్కడి స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నెక్కొండ అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, గాయపడిన సదయ్యకు ప్రథమ చికిత్స అందించారు. తదుపరి మెరుగైన చికిత్స కోసం అతన్ని వరంగల్ ఎం.జీ.ఎం ఆసుపత్రికి తరలించినట్లు 108 ఈఎంటి ఉపేందర్, పైలట్ శివాజీ తెలిపారు. ప్రస్తుతం సదయ్య ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న చందుపట్ల కీర్తిరెడ్డి



**టేకుమట్ల ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కన్నూరి సృజన్యరాణి దశ దిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి. వారివెంట మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,మాజీ బీజేవైఎం మండల అధ్యక్షుడు పంజాల కుమార్,బూతు అధ్యక్షుడు పల్లెల రమేష్ గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ ఆపరేటర్ అదృశ్యం



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోపు శ్రీనివాస్ రెడ్డి స్థానికంగా డిసి కేబుల్ నెట్‌వర్క్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో బయటకు వెళ్లి వస్తాను అని ఇంట్లో చెప్పి వెళ్లిన ఆయన రాత్రి ఎంతకీ తిరిగి రాలేదు.ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రాత్రంతా గ్రామంలోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ, బంధువుల ఇళ్లలోనూ గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శ్రీనివాస్ రెడ్డి ఆచూకీ లభించకపోవడంతో శనివారం ఆయన భార్య గోపు మని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి వెల్లడించారు.

### లోలం గ్రామ భూములు కబ్జా
## పసులోరి గుడి స్థలం రక్షణకై గ్రామస్తులు విజ్ఞప్తి





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) ఏప్రిల్. 19** ఇందల్వాయి మండలంలోని లోలం గ్రామంలో భూ వివాదం తీవ్రంగా మారుతుంది. గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 207.208.209 సర్వే నంబర్ భూములను కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ఈ భూములు గ్రామానికి చెందిన సమూహిక అవసరాలకు ఉపయోగపడేవని అలాగే పసులూరి గుడి స్థలాన్ని సంబంధించిన ఉన్నాయని వారు పేర్కొన్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కాందార్ పనిచేస్తూ గ్రామాల్లో ఎక్కడెక్కడ భూములు ఉన్నాయని వాటిపై కన్ను వేస్తూ కబ్జాలు చేయడం సరైనది కాదని గ్రామస్తులు వాపోయారు. కొందరు వ్యక్తులు చేయడం వల్ల గ్రామానికి చెందిన ఆస్తులు ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వెంటనే వారిపై చర్యలు తీసుకుని ఈ భూమిని కాపాడాలని వారు ఎమ్మార్వో ఆర్డీవో జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయమై అధికార యంత్రాంగం స్పందించి భూ వివాదంపై సమగ్ర విచారణ చేపట్టి. అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని పసులోరి గుడి స్థలాన్ని కాపాడాలని వారు కోరారు లోలం గ్రామానికి చెందిన ఆశలు కాపాడితే ఎల్లప్పుడూ మీకు రుణపడి ఉంటామని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ వీడిసి సభ్యులు ప్రతి కులస్తులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్లు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

### కమ్మర్‌పల్లి గ్రామ కమిటీ
## అధ్యక్షుడిగా మల్యాల సుభాష్ గౌడ్ ఎన్నిక



**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 19:** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 సంవత్సర కాలానికి గాను ఈ నూతన కమిటీని ఎంపిక చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్యాల సుభాష్ గౌడ్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడి గా సింగిరెడ్డి భరత్, కార్యదర్శిగా పెంట కిషన్, కోశాధికారి గా పన్నాల రవి ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సలహాదారులుగా ఈర్గల్ల మహేష్, కౌడ రాము, సిలివేరి భూమేశ్వర్, పసుపుల రమేష్, బైండ్ల సాయిలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సుభాష్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే
### – బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి




**మోస్రా (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19 :** గ్రామ దేవతల దయ వల్ల ప్రజలంతా సుభిక్షంగా ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు బాన్సు వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆదివారం మోస్రా మోటాడి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మహా లక్ష్మీ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా బోనాల పండుగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలతో కలిసి బోనమెత్తారు గ్రామంలో మొదటి సారి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని సంఘ సభ్యులు పేర్కొన్నారు ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అన్నారు గ్రామాల్లో బోనాల పండుగలు ప్రత్యేకమైనవని, మహిళలు బోనమెత్తుకొని వెళ్లడం వల్ల గ్రామమంతా పాడిపంటలతో సుఖశాంతులతో ఉంటుందన్నారు కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుత్పె విజయ భాస్కర్ రెడ్డి, మోటాడి రెడ్డి సంఘ అధ్యక్షులు బిల్లా రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్షయ్ రెడ్డి, డీసీసీ సెక్రటరీ పిట్ల శ్రీ రాములు, ఉమ్మడి వర్ని ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, వీడీసి అధ్యక్షుడు పోతా రెడ్డి, ఉమ్మడి వర్ని ఏఎంసీ డైరెక్టర్ సాయ గౌడ్ గోవూర్ గ్రామ సర్పంచ్ కత్తె రవి, మాజీ పాక్స్ చైర్మన్ సుధాకర్ రెడ్డి నాయకులు హరినారాయణ ్హన్మంత్ రెడ్డి నర్సా రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవీపేట్: (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19 :**మండలంలోని నందిగామ గ్రామంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పెద్దోళ్ల పోశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళారును నమ్మి మోసపోవద్దని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్ విడిసి కమిటీ సభ్యులు మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షురాలు సావిత్రి రైతులు సాయికుమార్ భూషణ్ గంగాధర్ సి ఎ రూపా రాణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చుతున్న రేవంత్ రెడ్డి

**రాజంపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర అడ్వైజర్ మహమ్మద్ షబ్బీర్ అలీ గారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదివారం పొందుర్తి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్పర్సన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే రాజంపేట మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అంకం కృష్ణారావు, యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ గౌడ్, పొందుర్తి గ్రామ సర్పంచ్ గరుగుల బాబు, యూత్ ప్రెసిడెంట్ రావా శ్రీకాంత్, సోషల్ మీడియా అధ్యక్షులు ఆత్మకూరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తలమడ్ల గ్రామ అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు గంగారం, వార్డ్ మెంబర్ సురేష్, షెట్కర్ తలమట్ల రామ్ ఆధ్వర్యంలో గృహప్రవేశాలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.



## వ్యవసాయరంగానికి కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలి
### – ఏర్గట్ల మండల బిఆర్ఎస్ పార్టీ డిమాండ్



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** రైతులకు విద్యుత్ సరఫరాలో ముందస్తు సమాచారం లేకుండా, వేళా పాళా లేని కరెంటు కోతల వలన రైతులు అయోమయానికి ,ఆందోళనకు గురవుతున్నారని పంట చేతి కొచ్చే సమయంలో విద్యుత్ సరఫరా సరైన విధంగా లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మండల బి. ఆర్.ఎస్ నాయకులు అన్నారు. విద్యుత్ కోతల విషయమై సంబంధిత అధికారులను సంప్రదిస్తే డిపార్ట్మెంట్ పరంగా వచ్చిన ఆదేశాల ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తున్నామని వాట్సప్ గ్రూపులలో తమకు వచ్చిన విధంగా రైతులకు సమాచారం ఇస్తున్నామని తెలిపారని అన్నారు. కానీ రైతులందరికీ వాట్సాప్ గ్రూపులు లేవని కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని ఆందోళనతో ఉన్నారని అన్నారు.తెలంగాణ రాకముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అస్తవ్యస్తంగా ఉన్న , తీవ్ర అంతరాయంగా ఉన్నటువంటి విద్యుత్ వ్యవస్థను తెలంగాణ వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధతో, చొరవ తీసుకొని విద్యుత్ సంక్షోభాన్ని చక్కదిద్ది 24 గంటలు వ్యవసాయ రంగానికి రైతులకు నాణ్యమైన కరెంటు అందించారని తద్వారా వ్యవసాయంలో కరువు లేకుండా రైతులు సంతోషంగా సాగు చేసుకుని పంటలు పండించి దిగుబడులు సాధించారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టైం లేని తీవ్రమైన అంతరాయం వల్ల పంట నష్టపోయే ప్రమాదం ఉందనీ నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు రాజాపూర్ణనందం, మాజీ జెడ్పిటిసి గుల్లేరాజేశ్వర్, ఏర్గట్ల గ్రామ సర్పంచ్ ఉపేందర్, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, జిల్లా రైతు నాయకులు నేరెళ్ల లింగారెడ్డి, శ్రీనివాస్, నరేందర్, నర్సారెడ్డి, కుశ లింబాద్రి , ఇబ్రహీంపట్నం నరేష్ , బట్టాపూర్ సర్పంచ్ ప్రవీణ్ యాదవ్, పోచయ్య, మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హిందువులంతా సనాతన ధర్మాన్ని ఆచరించాలి






**మోస్రా ( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 19 :** ప్రతీ వ్యక్తిలో దేశ భక్తిని పెంపొందించి సంస్కార వంతునిగా తయారు చేయడమే ఆర్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశమని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ ( ప్రాంత సహ బౌద్ధిక్ ప్రముఖ్ )నర్రా వెంకట శివ కుమార్ అన్నారు హిందూ సమాజాన్ని శక్తి వంతం చేయాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందన్నారుమోస్రా మండల కేంద్రంలో ఆదివారం మోస్రా ఉప మండల హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమం ప్రారంభించారు సాంస్కృతిక కార్యక్రమాలు హనుమాన్ చాలీసా పారాయణం ఆర్య వీర్ దళ్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్ ( ప్రాంత సహ బౌద్ధిక్ ప్రముఖ్ ) నర్రా వెంకట శివ కుమార్ మాట్లాడుతూ ప్రపంచమంతా సుఖంగా ఉండాలని కోరుకునేది కేవలం భారతీయులేనన్నారు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు ప్రతీ రోజు ఒక గంట సేపు శాఖ చేయాలని సూచించారు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఝాన్సీ లక్ష్మీ బాయి లాగా జీవించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిచ్కుంద సంస్థాన్ మఠ పీఠాధిపతి షట్ స్థల బ్రహ్మ 108 సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ స్వామీజీ మాట్లాడుతూ హిందూ ధర్మం గురించి హిందువులంతా పాటించాల్సిన ధార్మికతను వివరించారు మహిళలు జిజియా బాయి మాత లాగా ఇంట్లోని పిల్లలకు సనాతన ధర్మం ఆచరించేలా వారిని తయారు చేయాలన్నారు కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ విజయ భాస్కర్ స్థానిక సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్ , గ్రామ పెద్దలు వివిధ గ్రామాల యువకులు మహిళలు పాల్గొన్నారు.

### శాబ్ధిపూర్, క్యాసంపల్లిలో బాధిత కుటుంబాలను
## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్




**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** మానవతా దృక్పథంతో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచే కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శాబ్ధిపూర్ మరియు క్యాసంపల్లి గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. శాబ్ధిపూర్ గ్రామంలోని గోసంగి కాలనీలో నివసిస్తున్న నెరిగొండ రఘురాములు ఇటీవల మృతి చెందగా, ఆయన నివాసానికి వెళ్లిన గంప గోవర్ధన్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి, ఈ దుఃఖ సమయంలో అందరూ కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. అనంతరం క్యాసంపల్లి గ్రామానికి చేరుకున్న ఆయన, అక్కడి మాజీ ఎంపీటీసీ తండ్రికి ఇటీవల గుండె శస్త్రచికిత్స జరగడంతో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైతే తన వంతు సహాయం ఎప్పుడైనా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పాత హన్మాండ్లు గూడెం బాలరాజ్, నల్లవెల్లి అశోక్, కుంబాల రవి, సర్పంచ్‌లు రేకులపల్లి పద్మ, అడపా శ్యామ్, ఉపసర్పంచ్ చింతల నర్సిములు, బీఆర్ఎస్ నాయకులు గణేష్ గౌడ్, కొట్టూరి జగదీశ్వర్, రాజయ్య, నాగిరెడ్డి, శివారెడ్డి, ఆనంద్ గౌడ్, సిద్ధిరాములు, శారద, శ్రీనివాస్, లింగం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతూ వారి వద్దకు చేరుకోవడం గంప గోవర్ధన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఆయన పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు.

## దశాబ్ద కాలం సమస్యకు పరిష్కారం
### – నరసన్నపల్లి వడ్డెర కాలనీలో నూతన బోరు ప్రారంభం



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా గ్రామ సర్పంచ్ రాసముల్ల రవి కీలక చర్యలు చేపట్టారు. ఇటీవల పదవి చేపట్టిన అనంతరం కాలనీ ప్రజల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఆయన, సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నూతన బోరు త్రవ్వింపు పనులను ప్రారంభించి పూర్తి చేయించారు. అనంతరం ఆ బోరుకు నల్లా కనెక్షన్లు కల్పించి ప్రజలకు నీటి సరఫరా ప్రారంభించారు.ఇప్పటివరకు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీ ప్రజలకు ఈ బోరు ద్వారా గణనీయమైన ఉపశమనం లభించనుంది. ముఖ్యంగా ఎండాకాలంలో నీటి కొరత మరింత ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో ఈ చర్య చాలా ఉపయుక్తంగా మారిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాసముల్ల రవి మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడైనా ప్రాథమిక అవసరాల లోపం ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ పని చేస్తోందని, భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి సంబంధించిన మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.కాలనీ ప్రజలు సర్పంచ్ తీసుకున్న ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాగే ముందడుగు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాసముల్ల రవి, ఉప సర్పంచ్ రాజ శేఖర్ ,వార్డు మెంబరు సందీప్, గ్రామ పాలకవర్గ సభ్యులు, వడ్డెర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## కాంటాలు లేక రైతుల ఆందోళన
### – సొసైటీకి తాళం వేసి నిరసన




**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలోని బైరాపూర్ గ్రామంలో రైతులు సొసైటీ వద్ద ఆందోళనకు దిగారు. సొసైటీ పరిధిలో కోసిన ధాన్యానికి కాంటాలు పెట్టడం లేదని, ఇతర గ్రామాలకు వెళ్లి కాంటాలు పెడుతున్నారని రైతులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఆగ్రహించిన రైతులు సొసైటీ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సొసైటీ కార్యదర్శి గత వారం రోజులుగా విధులకు హాజరు కాకపోవడంతో పాటు, ఫోన్ చేసినా స్పందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు .వాతావరణ హెచ్చరికలు ఉన్న ఈ సమయంలో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్ 4న కోసిన వడ్లకు ఇప్పటికీ కాంటాలు పెట్టకపోగా, 18వ తేదీన కోసిన వడ్లకు మాత్రం వెంటనే కాంటాలు ఎందుకు పెడుతున్నారని సెక్రెటరీ నిలదీశారు .రైతుల మధ్య వివక్ష చూపకుండా వెంటనే చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు.

### క్యాసం పల్లి తండాలో
## పైపు లైన్ లీకేజీ మరమ్మత్తులు ప్రారంభం



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా కామారెడ్డి మండలం క్యాసం పల్లి తండా గ్రామంలో పైపు లైన్ లీకేజీ మరమ్మత్తుల పనులను గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామంలోని రెండు వార్డుల్లో ఈ పనులు చేపట్టడం జరిగింది.గ్రామంలో ఉన్న పైపు లైన్లలో లీకేజీ సమస్యలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టడం ద్వారా నీటి వృథాను తగ్గిస్తూ, ప్రతి ఇంటికి సమృద్ధిగా తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎండాకాలం నేపథ్యంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శతాబ్దాల చరిత్ర.. అపారమైన దైవ మహిమ..

– వైభవంగా శ్రీ కూర్మ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాలు






**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19:** తూప్రాన్ పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహంగా మారుతోంది. రామాలయం సమీపంలోని కిష్టాపూర్ రోడ్డులో స్వయంభుగా వెలసిన శ్రీ కూర్మ నరసింహ స్వామి దేవాలయం మహోత్సవాల సందడికి సిద్ధమైంది. శతాబ్దాల చరిత్రను మోస్తున్న ఈ అతి పురాతన దేవాలయం ప్రాంతీయంగా మాత్రమే కాకుండా పరిసర గ్రామాల భక్తులకు కూడా అత్యంత పవిత్ర క్షేత్రంగా పేరుగాంచింది. స్వయంభుగా వెలసిన కూర్మ నరసింహ స్వామివారి మహిమ విశేషమైందిగా భక్తులు చెబుతున్నారు. ఉత్తర--దక్షిణ దిశల్లో వెలసిన ఈ స్వామివారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని, జీవితంలో ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని విశ్వాసం. ఎన్నో మంది భక్తులు స్వామివారి కృపతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఈనెల 29, 30 తేదీలలో స్వామివారి జయంతి సందర్భంగా రెండు రోజులపాటు ఘనంగా కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ప్రధాన కార్యక్రమాలు: సుదర్శన హోమం శాంతి, శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం, ఓడిబియ్యం, అన్నప్రసాద వితరణ ఈ మహోత్సవాల సందర్భంగా తూప్రాన్ పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ పరిసరాలు భక్తి గీతాలు, మంత్రోచ్ఛారణలతో మార్మోగనున్నాయి.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దివ్య కళ్యాణ మహోత్సవం

– మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వేడుకలు







**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం భక్తి తరంగాలతో మార్మోగుతోంది. మహంకాళి దేవాలయం ప్రాంగణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తూప్రాన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గోమాత పూజతో ఈ దివ్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం లద్ద పుట్ట మట్టి ఎదుకోళ్ల కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించగా, సాయంత్రం పోచమ్మ బోనాలు అలంకరించి భారీ ఊరేగింపుగా ఆలయానికి తరలించారు. గ్రామ వీధులంతా భక్తి గీతాలు, డప్పుల నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. మూడు రోజులపాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో మహా అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమం, మంగళవారం శ్రీ రేణుకా మాత దివ్య కళ్యాణం, సాయంత్రం ఎల్లమ్మ బోనాలు, శివసత్తుల నృత్యాలు, భవ్య ఊరేగింపు ఉంటుందని, ముఖ్యంగా మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప పొందాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం

# ఉపాధ్యక్షుడిగా కౌడ శ్రీనివాస్ గుప్తా

– సంఘం బలోపేతానికి కృషి చేస్తా





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 19** ఆర్యవైశ్య సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కౌడ శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తూప్రాన్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ ఎన్నికలో మెదక్ జిల్లా కౌడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే కౌడిపల్లి గ్రామానికి చెందిన ఉడుత మురళి బాలరాజు మూట్రాజ్ పల్లి సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు కావున శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఆర్యవైశ్య సంఘానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశానికి కౌడిపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉడుత వెంకటేశం గుప్తా ఉడత రాజు గుప్తా గుప్తా , నాడ్ల వెంకటేశం గుప్తా, సిద్ధిరాములు గుప్తా, బాలకిషన్ గుప్తా నర్సింలు గుప్త రవీందర్ గుప్తా శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ గుప్తా శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌పై బీజేపీ ఫైర్

# తూప్రాన్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19:** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. భారతీయ జనతా పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆదివారం తూప్రాన్ నర్సాపూర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు రాస్తారోకో చేపట్టి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వర్గంటి రామ్మోహన్ గౌడ్, తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు భూమన్న జానకిరామ్ గౌడ్, బీజేపీ కౌన్సిలర్లు మన్య స్వామి, అశోక్ యాదవ్, సిద్ధిరాములు, మెదక్ జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు సంఖ్య యాదగిరి, అడ్వకేట్ దేవత సాయికిరణ్, బద్రి, సంపత్ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# హిందు ధర్మమే విశ్వానికి రక్ష

– సమ్మేళనంలో హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి ఉద్బోధ





**నర్సాపూర్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** సనాతన ధర్మం అనేది కేవలం ఒక మతం కాదు.. అది ఒక ఉన్నతమైన జీవన విధానం. ఈ ధర్మాన్ని కాపాడుకోవడమే విశ్వానికి శ్రీరామరక్ష అని హంపి విరూపాక్ష పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జగద్గురు విద్యారణ్య భారతి స్వామి పిలుపునిచ్చారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో స్థానిక హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'హిందూ సమ్మేళనం' ఆధ్యాత్మిక శోభతో మారుమోగింది. సామాజిక సమరాసత రాష్ట్ర ప్రముఖ్ సిహెచ్. అప్పల ప్రసాద్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

**అమ్మ సంకల్పం - ధర్మ విజయం**

స్వామీజీ తన ఆధ్యాత్మిక ప్రసంగంలో మాతృమూర్తుల పాత్రను కొనియాడారు. ఒక వీరుడిని తయారు చేయాలన్నా, ధర్మాన్ని రక్షించాలన్నా అది తల్లి సంకల్పంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ శత్రువుల వెన్నులో వణుకు పుట్టించడానికి కారణం ఆయన తల్లి జిజియాబాయి పెంపకమే. ఆమె తన గర్భంలో ఉన్న శిశువుకు రామాయణ, భారత గాథలను వినిపిస్తూ వీరత్వాన్ని నూరిపోశారు. ఆ సంకల్ప బలమే శివాజీని ధీరుడిగా మార్చి హిందూ సామ్రాజ్య స్థాపనకు దారితీసిందని వివరించారు. నేటి తల్లులు కూడా పిల్లలకు చిన్నతనం నుంచే ధర్మ నిష్టను, సంస్కారాన్ని నేర్పాలని కోరారు.

**గోమాత సేవతోనే అష్టైశ్వర్యాలు**

ఆవు ఉన్న ఇంట్లో అష్టైశ్వర్యాలు ఉంటాయని, గోమూత్రం క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించే అద్భుత ఔషధమని స్వామీజీ తెలిపారు. మన పురాతన ఆచారాలను మరిచి ఇంగ్లీష్ మందులకు అలవాటు పడటం వల్ల కొత్త రోగాల బారిన పడుతున్నామని, తిరిగి మన మూలాలకు మళ్లడమే శ్రేయస్కరం అని పేర్కొన్నారు.

**శతాబ్ది దిశగా సమ్మేళనం: అప్పల ప్రసాద్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వంద సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో హిందూ సమాజం ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని ముఖ్య వక్త అప్పల ప్రసాద్ అన్నారు. భారతీయ సంస్కృతిపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళా వక్త కన్నడ శారద దయానిధి మాట్లాడుతూ.. ధర్మ రక్షణలో మహిళలు ముందుండాలని కోరారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

ఈ సమ్మేళనంలో కళానిలయం అకాడమీ తరపున ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా సాగిన ఈ నృత్యాలు సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వందలాదిగా తరలివచ్చిన హిందూ బంధువులతో కళాశాల మైదానం జనసంద్రమైంది. కార్యక్రమంలో రుస్తుంపేట ఆత్మానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ రాజయోగి వెంకటస్వామి మహారాజ్, స్థానిక ప్రముఖులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే విశ్వ గురు బసవేశ్వర 893వ జయంతి





**ప్రజా జ్యోతి రేగోడ్ ఏప్రిల్ (19):** ఎందరో మహానుభావులు తమ జీవితాలను సమాజ శ్రేయస్సు కొరకు వారి ఆచరణలతో , ప్రవచనాలతో సత్య సన్మార్గంలో మానవులు ఉద్ధరించడానికి వచ్చిన శివాం సంభూతురాలైన మహాయోగి తపస్విని అక్కమహాదేవి శిష్యుడైన ఒక్కరు విశ్వగురు బసవేశ్వరుడు. రోజు మనం 12వ శతాబ్దపు గొప్ప సమాజ సంఘ సంస్కర్త, తత్వవేత్త, కవిమరియు లింగాయత్ ధర్మ స్థాపకులైన మహాత్మా బసవేశ్వరుని 893వ జయంతిని జరుపుకుంటున్నాము. బసవణ్ణ అని పిలువబడే ఆయన చేసిన కృషి సమాజానికి దిక్సూచి వంటిది. బిబసవన్న గారు 1134లో కర్ణాటకలోని బాగేవాడిలో జన్మించారు. ఆయన కేవలం ఒక తత్వవేత్తగా మాత్రమే కాదు, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు. సమాజంలోని కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది, సకల జనుల సమభావలను లోకానికి అందించిన మహా పండితుడు బసవేశ్వరుడు. 12వ శతాబ్దంలో కుల, మత, లింగ భేదాలు పతాక స్థాయిలో ఉన్నప్పుడు, సమాజంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు బసవన్న. అందరూ సమానమే అని మనుషులందరూ ఒక్కటేనని, పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదని చాటిచెప్పారు. సాటి మనిషికి ప్రేమించాలి అని చెప్పాడు. శ్రమను మించిన సౌందర్యంలేదని, ఆహారం, ఇల్లు, బట్ట, జ్ఞానం, వైద్యం ఇవి మానవుని కనీస హక్కులు అని చెప్పాడు. ప్రతి వ్యక్తి తను ఎంచుకున్న పనిని చిత్తశుద్ధితో చేయాలని, శ్రమలో కూడా దైవాన్ని చూడాలని ఆయన బోధించారు. కష్టపడి సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజ సేవకు, పేదలకు వినియోగించాలని చెప్పాడు. వారు బోధించిన తత్వాలు దేశమంతా విస్తరించాయి. ఆధునిక ఆలోచన రితులను ఆనాడే ఆచరించి చూపించాడు, మనిషి నిత్యా చైతన్యంతో ఉండాలని చెప్పాడు. దేహమే దేవాలయం అని సద్భక్తి కలిగి ఉండడమే నిజమైన భక్తి అని చెప్పాడు. బసవణ్ణ తన సందేశాలను సరళమైన తెలుగు, కన్నడ భాషలో వచనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లారు. కాయకమే కైలాసం, దొంగిలించకు, చంపకు, అబద్ధం చెప్పకు, అసత్యం పలకకు, నిన్ను నీవు పొగుడుకోకు, ఇతరులను దూషించకు అనేవి ఆయన ప్రాథమిక సూక్తులు నేటికీ ఆచరణీయం. మాట ఒకటి, చేత ఒకటి కాకూడదు మనం ఏం చెబుతామో అదే చేయాలి అన్నది బసవణ్ణ ముఖ్య ఉద్దేశ్యం.

**మనవత్వమే మహోన్నతం**

భారత దేశం తన పూర్వ వైభవం కోల్పోవడానికి భారతదేశం బానిసత్వపు సంకెళ్ళతో బందీ అవడానికి, దారిద్ర్యపు కోరల్లో చిక్కుకోవడానికి కారణం మతం కాదు. మతం పేరిట ప్రబలిన సంకుచిత భావాలు, మూఢనమ్మకాలు, స్వార్థ రాజకీయాలే కారణం. ప్రజలంతా సామరస్యంతో కలసిమెలసి ప్రశాంతజీవనం సాగించేందుకు తోడ్పడటమే మత ప్రయోజన మని ప్రజల్ని చైతన్య పరిచేలా బసవేశ్వరుడు చూపిన సమసమాజ స్థాపన, ప్రేమ, కరుణ, శ్రమ అనే మార్గంలో నడిస్తేనే మన సమాజం బాగుపడుతుంది మహాత్మా బసవేశ్వరుని ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన మార్గంలో నడవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ఆయన ఆశయాలను పాటిస్తూ, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి. మహాత్మా శ్రీ బసవేశ్వరుడు జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు.

# సమగ్ర అభివృద్ధి దిశగా ఆర్యవైశ్య మహాసభ

– కొత్త నాయకత్వంతో సంఘానికి కొత్త దిశా నిర్దేశం





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 19:** తూప్రాన్‌లో నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఘనంగా ఏర్పాటు చేయబడింది. తూప్రాన్‌కు చెందిన పల్లెర్ల రవీందర్ గుప్తను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకొని బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా బుక్క అశోక్ బాధ్యతలు స్వీకరించగా, గౌరవ అధ్యక్షుడిగా సుదం మల్లేశం గుప్త, కోశాధికారిగా మధుమల అశోక్ గుప్త నియమితులయ్యారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా వెంకటనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పుండరికం బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్, శ్రీనివాస్ వ్యవహరించనుండగా, పీఆర్ఓలుగా వెంకటేశం, శంకర్ బాధ్యతలు స్వీకరించారు. డివిజన్ కార్యదర్శులుగా రాజేందర్, నవీన్ కుమార్, రాజేశ్వర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొని, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**నంగునూరు, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):-** నంగునూరు మండల పరిధిలో ని సిద్ధన్నపేట లో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా సంగు శివరాం, గౌరవ సలహాదారుగా సంగు ఆంజనేయులు ఎంపికయ్యారు. నూతన అధ్యక్షునిగా సంగు రమేశ్, ఉపాధ్యక్షునిగా: యంజాల రమేశ్ , ప్రధాన కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీధర్, కోశాధికారిగా సంగు బాలకిషన్, కార్యదర్శిగా సంగు మధు, పాలకవర్గ సభ్యులుగా కారంపూరి మల్లేశం, యంజాల భాను, సంగు రాకేశ్, పంతం శ్రీనివాస్, సంగు శ్రీనివాస్, కొక్కుల నరేశ్ కందికట్ల కనకయ్య, యంజాల రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని పద్మశాలి సామాజికవర్గ సభ్యులు, నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

– ఈనెల 21న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

– బూసిరెడ్డి నరోత్తమరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు



**నంగునూరు, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):-** గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నిక మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం సిద్ధిపేట జిల్లా నాయకుడు, నంగునూరు మండల అధికార ప్రతినిధి బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి డిమాండ్ చేశారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోక పోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మాట ఇచ్చి ఇప్పటివరకు ఏర్పాటు చేయకుండా రెడ్డి సామాజిక వర్గాన్ని మోసం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రూ.అయిదు వేల కోట్ల కార్పస్ ఫండ్(మూల ధన నిధి)తో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ రెడ్డి కార్పొరేషన్ చేయకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు. ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరు సరైంది కాదన్నారు. కూలి పని చేస్తే తప్ప పూట గడవని వారు ఎంతోమంది రెడ్డి సామాజిక వర్గంలో ఉన్నారని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దశల వారీగా ఉద్యమం చేస్తామని చెప్పారు. దీంట్లో భాగంగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 వ తేదీన ఛలో కలెక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుండి రెడ్డి నాయకులు, యువకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోదాంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో, మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వం క్వింటాలుకు ?2400 గిట్టుబాటు ధరను అందిస్తున్నదని తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశు రాం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, జిల్లా డీసీఎంఎస్ అధికారి వెంకటరమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎజాజ్, బాదం శ్రీనివాస్, ఎండి ఆరీఫ్, అక్బర్, చిన్న నర్సింలు, సర్వర్, గోపాల్, మార్కెట్ డైరెక్టర్లు, ఆత్మ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన సంఘటనలో వ్యక్తి రిమాండ్

**- ఎస్ఐ శ్రీశైలం యాదవ్**



**బషీరాబాద్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** బషీరాబాద్ మండలం బొజ్యా నాయక్ తాండలో ఇద్దరు వ్యక్తుల మధ్య పాత కక్షలతో గొడవలు పడ్డారు ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన రాములు , సేవ్య నాయక్ అనే వ్యక్తి పాత కక్షలతో రాములు అనే వ్యక్తి మీద దాడి చేసి అతని పళ్ళు విరిగి పోవడంజరిగింది. దీని కారణం అయినా సేవ్య నాయక్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు.

## ఆదివారం ఇసుక దోపిడి !

**- అధికారుల అనుమతి లేకుండా**



**బషీరాబాద్ ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలోని నవాంద్గి గ్రామ పరిధిలో ఉన్న కాగ్నా నది నుండి ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు స్థానిక ప్రజల ఆరోపిస్తున్నారు. నిబంధనలు పట్టించుకోకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక దోపిడి కారణంగా పరిరక్షణకు భంగం కలుగుతుందని పర్యావరణకు నష్టం కలుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక రావణపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే కాకుండా సహజ వనరులు దెబ్బతింటున్నాయని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. సంబంధిత శాఖలు దృష్టి సారించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 180 వారం అన్నదాన కార్యక్రమం

**- హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 180వ వారం అన్న ప్రసాదం హోప్ ఫౌండేషన్ అన్నె అపర్ణ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ కు అభినందించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 100 ఏళ్ల రహదారి తవ్వేసి గేట్ వేశాడు...

- 60 మంది రైతుల జీవనాడిని నరికేసిన అమానుషం!"
- ప్రభుత్వ భూమి కబ్జా ఆరోపణలు... అధికారుల మౌనం పై కాస్లాబాద్ తో పాటు పలు గ్రామాలు ఆగ్రహ జ్వాలలు
- గ్రామ సర్పంచ్ మధురవేణి మోహన్



**మోమిన్ పేట్ ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట్ మండల పరిధిలోని కాస్లాబాద్ గ్రామంలో భూమి వివాదం తీవ్రరూపం దాల్చి రైతుల్లో తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని రగిలిస్తోంది. అమరేందర్ రెడ్డి అనే వ్యక్తి సుమారు 25 సంవత్సరాల క్రితం 150 ఎకరాల భూమిని కొనుగోలు చేసినప్పటికీ, గత 5 సంవత్సరాలుగా గేట్ ఏర్పాటు చేసి సుమారు 60 మంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. గత 5 సంవత్సరాల కాలంలో మూడుసార్లు మండల సర్వేయర్లు వచ్చి భూమి సర్వే నిర్వహించినప్పటికీ, రైతులకు న్యాయం జరగలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ పేరుతో భూమిని స్వాధీనం చేసుకుని మామిడి తోట ఏర్పాటు చేయడం ద్వారా రైతుల హక్కులను కాలరాస్తున్నాడని ఆరోపిస్తున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, గత 100 సంవత్సరాలుగా టేకులపల్లి మల్లన్న దేవాలయం వరకు ఉన్న పాత రహదారిని తవ్వేసి గేట్ వేసి మూసివేయడం వల్ల రైతులు తమ పొలాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ చర్యతో రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా, గేట్ పరిధిలో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అక్రమంగా కబ్జా చేసి మామిడి తోటగా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై రైతులు ఈరోజు కాస్లాబాద్ గ్రామ సర్పంచ్ సంద్ర మధురవేణి మోహన్‌ను కలిసి తమ గోడును వినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... "గ్రామ రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వెంటనే అరికట్టాలి. ప్రభుత్వ భూమి కబ్జాను తొలగించి, పాత రహదారిని పునరుద్ధరించాలి. అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రైతుల హెచ్చరిక :** సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయకపోతే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్
- ఎస్‌బి పల్లిలో ఘనంగా ప్రారంభమైన పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్





**కొత్తూర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండల పరిధిలోని ఎస్‌బి పల్లి గ్రామంలో ఆదివారం క్రికెట్ సందడి నెలకొంది. టోర్నమెంట్ స్పాన్సర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ పోటీలకు గ్రామస్థులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న నాలుగు జట్లకు వార్డు మెంబర్ లింగారం సంతోష సురేష్ గౌడ్, ఎమ్మె శ్రీశైలం, జాలగూడెం నరసింహ, మన్నె మల్లేష్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. అలాగే, పిట్టల శ్రీనివాస్ ఎమ్మె ప్రవీణ్,అంబటి శేఖర్, వార్డు మెంబర్ అంబటి మానస రమేష్, తమ సహకారాన్ని అందిస్తూ టోర్నమెంట్ నిర్వహనకు తోడ్పడుతున్నారు. టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా అంబటి ప్రభాకర్ మైదానంలో యువకులతో కలిసి క్రికెట్ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ఆటల వల్ల యువత మధ్య స్నేహసంబంధాలు పెరుగుతాయని, క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఆటలో గెలుపోటములు సహజమని.. నిరుత్సాహపడకుండా పట్టుదలతో విజయం సాధించాలని క్రీడాకారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ...సోదర భావం తో ఆడుతూ గెలవడం కోసం కాకుండా ఆటను ఆస్వాదించాలని క్రిడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి,వార్డు సభ్యులు నందు, రమేష్ గ్రామస్థులు ఎమ్మె దేవెందర్, అంబటి కృష్ణయ్య,అంబటి కుమార్,ఎమ్మె శ్రీశైలం,బుడుగు విజెయ్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రూ.70 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- పిఎన్జి సౌకర్యంతో ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ప్రారంభం






**కొత్తూర్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని కొత్తూరును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సి పాలిటీలోని నాలుగో వార్డులో హెచ్ఎండిఏ, టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ.50 లక్షలతో వింటేజ్ వెంచర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, అలాగే మున్సిపల్ నిధులు రూ.20 లక్షలతో ఎస్టి కమ్యూనిటీ హాల్ పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్స్ సోమ్లా నాయక్,కోస్గి శ్రీనివాస్, జయమ్మ జనార్ధన్ చారి,షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, మాజీ సర్పంచ్ జగన్, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు గౌడ్, రాజు, గోవిందు నాయక్, తుప్పర రమేష్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు సిటీకేబుల్ వెంకటేష్, రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య, చిల్కామారి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అంజి నాయక్, పెంటయ్య యాదవ్,శివ,తీగపూర్ ఆంజనేయులు, నరసింహ గౌడ్, కొండారెడ్డి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ఆర్ఎస్ఎల్వి పి1రాకెట్ ప్రయోగం విజయవంతం

- కార్యదర్శి రాజ్ కుమార్ కు పురస్కారం అందజేత - విద్యార్థులు సురాధికారులు గ్రామ సర్పంచ్ హాజరయ్యారు





**ఇబ్రహీంపట్నం 19 ఏప్రిల్ ప్రజాజ్యోతి :** ఇస్రో ఆధ్వర్యంలో నెర్రపల్లి గ్రామంలో ప్రయోగం విజయవంతంగా ప్రయోగించారు. రాకెట్ కలాం దార్శనికత 2047 ఊహకు అందని లక్ష్యంను, ఎస్ఐఎంఎస్ఎంఈ ఫౌండేషన్, అభివృద్ధి లక్ష్యాలను నిలబెట్టుకోవడానికి భారతదేశం సాధన సేవా పురస్కారం అందజేయడం జరుగుతుంది. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం, నెర్రపల్లి గ్రామంలో భారత సాంకేతిక సంస్థ ఇస్రో అధికారుల ఆధ్వర్యంలో, దాదాపు 2000 మంది విద్యార్థుల సమక్షంలో డిఎస్ఆర్ఎస్ఎల్వి పి1రాకెట్ 2026 ప్రయోగం విజయవంతంగా ప్రయోగించడం జరిగింది. నెర్రపల్లి పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో, గ్రామం, అత్యుత్తమ అంకితభావం నిబద్ధతకు మారుపేరుగా నిలవడంతో, ఈ యొక్క సాధన సేవా పురస్కారాన్ని, ఎస్ఐఎంఎస్ఎంఈ ఫౌండేషన్ వారు, కార్యదర్శి రాజ్ కుమార్ కు ప్రదానం చేశారు. మీ సమయానికి, అంకితభావానికి కృతజ్ఞతాపూర్వక గుర్తింపుగా పురస్కారం అందజేయడం జరిగింది, మీ సహాయం లేకుండా మేము ఇది చేయలేక పోయేవాళ్ళం అని, ఎస్ఐఎంఎస్ఎంఈ ఫౌండేషన్ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇస్రో అధికారులు రోహన్ డి లహనే, అనురాగ్ పాండే, సూరజ్ సీతారామ, గ్రామ సర్పంచి హేమలత శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు మేకల పద్మా జంగయ్య, అరుణ్ కుమార్ యాదవ్, అఖిల సాయి కిరణ్, బద్దుల నరసింహ యాదవ్, రేణుక శ్రీనివాస్, దుబ్బాక బాలయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ట్రయల్ రన్‌లో అపశృతి...

**అదుపు తప్పి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి స్వల్ప గాయాలు**



**పరిగి, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో అనుకోని అపశృతి చోటుచేసు కుంది. వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులను పిచికారి చేసే డ్రోన్ ట్రయల్ రన్ కొరకు ఎగరవేస్తున్న సమయంలో అది అకస్మాత్తుగా అదుపు తప్పి ఎమ్మెల్యే రామ్మో హన్ రెడ్డిని తాకింది. ఈ ఘటనలో ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలు అయ్యాయి. తక్షణమే స్పందించిన స్థానికులు, అధికారులు ఎమ్మెల్యేను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. గాయాలు స్వల్పంగా ఉండటంతో ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. దీంతో అక్కడున్న వారంతా ఊపిరి పీల్చుకు న్నారు. అనంతరం ఎమ్మెల్యే ముందుగా నిర్ణయించిన కార్యక్రమంలో పాల్గొనడానికి హైదరాబాద్‌కు బయలుదేరి నట్లు సమాచారం. ఎమ్మెల్యే ఆరోగ్యంపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని, ఆయన క్షేమంగా ఉన్నారని వ్యక్తిగత సలహాదారులు స్పష్టం చేశారు.

## పిడుగుపాటుకు ఓ.ఎద్దు బలి



**మోమిన్ పేట్ ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** పిడుగుపాటుకు ఓ.ఎద్దు మరణించిన సంఘటనమొరంగ పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధిం చిన వివరాలు ప్రకారం మోమిన్ పెట్ మండలంలో పలు గ్రామాలలో ఈరోజు భారీ వర్షం కురవడంతో మొరంగ పల్లి గ్రామానికి చెందిన మంగలి రాములు తన వ్యవసాయ ఎడ్లను మేపడానికి గ్రామ శివారులోని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లగా ఆదివారం సాయంత్రం 5గంటల ప్రాంతంలో అకాల భారీ వర్షాల వల్ల పిడుగుపాటుకు గురై ఒక ఎద్దు అక్కడికక్కడేమరణించింది ఎద్దు విలువ సుమారు 90.000 వేల రూపాయలు ఉంటుంది ప్రభుత్వం స్పందించి నిరుపేద కుటుంబానికి చెందిన రాములు కుటుంబాన్ని కి ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## అత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

**- సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్**




**బంట్వారం ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** బంట్వారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన ఇందుర్ రూతమ్మ అనారోగ్యంతో మరణించడంతో స్థానిక సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం 6 వేల రూపాయలు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని, వారికి ఏం అవసరం ఉన్నా నా వంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ & డ్రైవ్

**- 315 మందిపై కేసులు**

**- హెల్మెట్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతునవారిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి**





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి × రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 315 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 268 ద్విచక్ర వాహనదారులు, 15 ఆటోలు, 28 కార్లు, 04 హెవీ వాహనదారులపై కేసులు నమోద య్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే -277 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,27 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,11 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సం బంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీ సులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (13.04.2026--18.04.2026)లో మొత్తం120 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 01 మందికి జరిమానా, జైలు శిక్ష,00 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,119 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి: మున్సిపల్ చైర్మన్ పిలుపు

జమ్మికుంట,ఏప్రిల్19 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల



గుడిలో ఈ నెల 25న నిర్వహించనున్న హిందూ సమ్మేళనం, గోపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణం, పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. హిందూ సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. గోపూజ ద్వారా పర్యావరణ, ఆధ్యాత్మిక విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందా రాజు, బచ్చు భాస్కర్, యాంసాని సురేష్, రాజ్ కుమార్, ప్రజాప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

## కాటారం బహిరంగ సభను విజయవంతం చేయండి

ఇల్లంతకుంట ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) కాటారం మండలంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజి అధ్యక్షుడు వినయ్ కుమార్ కోరారు.ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, అసెంబ్లీ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రులతో కలిసి మంథని నియోజక వర్గంలోని మేడిగడ్డ, కాళేశ్వరంలో పర్యటించి అనంతరం కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించనున్న కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి రెండో విడత రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తారని కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ కోరారు. ఇల్లంతకుంట మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

## ప్రజాజ్యోతి దినపత్రిక గెట్ టు గెదర్ ప్రోగ్రాం.

వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి. ఆదివారం రోజున ప్రజా జ్యోతి యజమాన్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో చీఫ్ కొమ్మెర తిరు పతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాజ్యో తి దినపత్రి కలో కరీంనగర్ ఉమ్మ డి జిల్లాలో పనిచేయు పాత్రికే యులను కొండగట్టు శ్రీ ఆంజనే య స్వామి దర్శనం చేయించి తర్వాత గెట్ టు



గెదర్ ప్రోగ్రాంలో తిరుపతిరెడ్డి పాల్గొని పాత్రికే యు లకు సమాజంలోని సమస్యల పై న ఎలా వార్తలు రాయాలి ఎలా స్పందించాలి పాత్రి కేయులకు ఎ లాంటి సమస్యలు ఉన్నాయి వా రు ఏవిధంగా ఉండాలి అనే విష యాలపై అన్ని సమస్యల పైన కు ళాకషంగా చర్చించి వారికి ఉన్నా సమస్యల పైన అందరి సలహాలు సూచనలు తీ సుకోని పరిష్కారం చూపారు ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాత్రికేయులు పాల్గొన్నారు

## బొప్పాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట లో కేటీఆర్ హాజర్.....

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు రెండో రోజు భూదేవి శ్రీదేవి వెంకటేశ్వర స్వామి



విగ్రహాలకు ప్రాణ ప్రతిష్టను వేదమం త్రాలచే నిర్వహిస్తున్న ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆలయాన్ని సందర్శించారు పూజలు నిర్వహించారు బ్రాహ్మణులకు ఆశీర్వచనా న్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన ప్రజలు భక్తులను మహిళలను సోదరంగా పలకరించారు

## బిల్లు వెనుక భాజపా కుటిల రాజకీయాలు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 19( ప్రజాజ్యోతి ) మహిళా బిల్లు పేరుతో భారతీయ జనతా పార్టీ కుటిల రాజకీయాలకు పాల్పడుతోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.ఆదివారం కరీంనగర్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లతో కలిసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని రాజకీయ లాభం పొందడమే లక్ష్యంగా డీలిమిటే షన్ అంశాన్ని ముందుకు తెస్తోందన్నారు. ఇది దక్షిణాది రాష్ట్రాలపై అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. మహిళా బిల్లుపై కూడా బీజేపీ నిజాయితీగా వ్యవహరించడం లేదని, కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాలనే ఉద్దేశంతో కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మహిళాలోకం ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాలును స్వీకరించి, మహిళా బిల్లును మళ్లీ పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లుపై కుట్రలు కొనసాగితే కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ప్రతిస్పందిస్తారని



హెచ్చరించారు. దిష్టిబొమ్మలు తగులబెట్టాల్సింది ఇండియా కూటమి కాదు, బీజేపీ నాయకులేనని వ్యాఖ్యానించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక సమస్యలను విస్మరించి కేవలం ప్రచారానికే పరిమితమయ్యారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును సమర్థిస్తే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు.మాజీ మంత్రి కేటీఆర్ అహంకా రపూరిత వ్యాఖ్యలు మానుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని అన్నారు. అవసరమైతే కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ అహంకారానికి తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిట్టల రవీందర్, మల్లిఖార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, కాంతాల జగన్ రెడ్డి, పర్వతం మల్లేశం, గుమ్మడి రాజ్ కుమార్, టేల భూమయ్య, ఇక్రమ్, దండి రవీందర్, పెద్దిగారి తిరుపతి, మాసుం ఖాన్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చరిత్ర చెరగదు

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల క్యాంపు కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు కేసీఆర్ అని, ఆయన చరిత్రను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నికల హామీలకే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయకుండా, కేవలం విమర్శలు చేయడానికే పరిమితమైందని విమర్శించారు. కేసీఆర్ బయటకు రారని విమర్శించిన కాంగ్రెస్ నేతలు, జగిత్యాల సభ ప్రకటించ గానే భయపడి రైతుబంధు వంటి పథకాలపై హామీలు ఇస్తుండటం హాస్యాస్పదమని అన్నారు.కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, వృద్ధాప్య పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు సమర్థంగా అమలయ్యాయని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా, గతంలో అమలైన సంక్షేమ పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టులు చేపట్టకుండా గత రెండున్నర సంవత్సరాల్లో భారీగా అప్పులు



చేసిందని విమర్శించారు.జగిత్యాలలో జరగనున్న సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, గందె మహేశ్, మైనార్టీ నాయకులు మీర్ సౌఖత్ అలీ, నారదాసు వసంతరావు, గూడెల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

ఇల్లంతకుంట ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి) హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ విష్ణుసేవా నందగిరి స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం





గాలిపెల్లి హరిహర దేవాలయంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజిం చబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ ఎస్ ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు.పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు .సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ,కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు,నిర్వ హణ సమితి అధ్యక్షులు మల్లు గారి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి శ్రీనివాస్, కోశాధికారి అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి,గాలి పల్లి సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, నర్సపేట గ్రామ సర్పంచ్ బెంద్రం శంకరమ్మ, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రచన,నిర్వహణ సమితి సభ్యులు చిలుముల బాలనాగచారి,రమణారెడ్డి ,సమితి సభ్యులు,పాల్గొన్నారు.

## సాగును పండుగ చేయడమే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి వేములవాడ నియోజకవర్గ రై తాంగం ఆర్థికంగా బలోపేతం కా వాలని, సాగును పండుగలా మా ర్చాలన్నదే స్థానిక ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రధాన ఆ శయమని మున్సిపల్ చైర్మన్ పు ల్కం రాజు అన్నారు. వేములవాడ పట్టణంలోని బాల నగర్‌లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొం డిరాజుతోకలిసిఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ. ముఖ్యంగా రైతాం గానికి సాగునీరు అందించడంలో నూ, పండించిన పంటను నేరుగా ప్రభుత్వమేకొనుగోలుచేసేలామార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం లో ఆది శ్రీనివాస్ నిరంతరం శ్రమి స్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ క నికారపు రాకేష్, డైరెక్టర్ లు కౌన్సి



లర్లు కొక్కుల రాజు అన్నారం శ్రీని వాస్ తోట రాజు కాంగ్రెస్ పార్టీ ప ట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీని వాస్, రామతీర్థపు హరీష్ రైతు నాయకులు పొంచెట్టి శంకర్ పటే ల్ వ్యవసాయ సహకార సంఘం అధికారులు, మార్కెట్ కమిటీ స భ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకు లు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొ న్నారు.

## హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

### హిందూ సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ .

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 19( ప్రజాజ్యోతి ) హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ ముక్తానంద స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని, హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ ఎన్నమనేని అశోక్ రావు మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన అవసరమని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్. అని, దేశభక్తులను తయారుచే యటమే ఆర్.ఎస్.ఎస్. వందేళ్ళుగా చేస్తుందని వివరించారు. మరొక మహిళా వక్త నీలిమా మాట్లాడుతూ పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు. సమ్మేళనంలో పాఠశాల విద్యార్థులచే వేయబడిన నాటికలు, సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో, భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు గూడ అశోక్ రెడ్డి, మేకల ఓంప్రకాశ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ లు నాంపల్లి రేణుక శ్రీనివాస్, సాగాని కొమురయ్య మరియు దక్షిణామూర్తి, నాగరాజు, గజేందర్, రవీందర్, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మామిడి రమేశ్, ఆదిరెడ్డి, భగత్ నగర్ బస్తీ లోని వివిధ కాలనీల నుండి తరలివచ్చిన హిందూ బంధువులు పాల్గొన్నారు



## ఎన్పీడీసీఎల్ రాజన్న సిరిసిల్ల సర్కిల్ లోని పేద తరగతి వారి కి 1325రూపాయలుకు విద్యు త్కనెక్షన్.

వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి. విద్యుత్తు మీటర్ లేని పేద తర గతి (BPL) విద్యుత్ వినియోగ దారులకు రాయితీ ధరలతో కొత్త సర్వీసులను మంజూరు చేస్తూ టీజీఎన్పీడీసీఎల్ (TGNPDCL) యాజమాన్యం కీలక ఉత్తర్వులు జారీ చేసిందని రాజన్న సిరిసిల్ల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ టి. వేణుమాధవ్ తెలిపారు. 500 వాట్ల లోపు విద్యుత్ వినియోగించే వారి సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు వినియోగదా రులు కింది విధంగా అతి తక్కువ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు.

చెల్లించాల్సిన రుసుముల వివరాలు:
దరఖాస్తు రుసుము: రూ. 25-00
సర్వీస్ లైన్ ఛార్జీలు: రూ. 500-00
డెవలప్మెంట్ ఛార్జీలు: రూ. 600-00
సెక్యూరిటీ డిపాజిట్: రూ. 200-00
మొత్తం చెల్లించాల్సిన రుసుము: రూ. 1325-00 మాత్రమే

ఈ కనెక్షన్ల మంజూరు సమయంలో వినియోగదారులు తమ ఈ కింది వివరాలను అధికారులకు విధిగా నమోదు చేయించాలని ఆయన తెలిపారు: ధార్ కార్డు నంబర్, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) నంబర్, మొబైల్ నంబర్, సెన్సస్ ఐడీ, పుట్టిన తేదీ, లింగం, సామాజిక వర్గం, వృత్తి, ఇంటి నంబర్, వార్డు నంబర్, గ్రామ పంచాయతీ ఐడీ / మున్సిపల్ ఐడీ, మరియు జిల్లా ఐడీ. రాజన్న సిరిసిల్ల సర్కిల్ పరిధిలోని అర్హులైన బీపీఎల్ వినియోగదా రులు అందరూ ఈ సదావకాశాన్ని ఉపయోగించుకుని, రాయితీ డెవలప్మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి తమ విద్యుత్ కనెక్షన్లను వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని కోరారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై రైతు నేస్తం కార్యక్రమం



జమ్మికుంట, ఏప్రిల్19 ( ప్రజాజ్యోతి ): యాసంగి సీజన్ సంబంధించిన రైతు భరోసా 2వ విడత నిధులను విడుదల కార్యక్రమాన్ని రేపు ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకా వాలని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ కోరారు. అభాది జమ్మికుంట, వావిలాల, తనుగుల క్లస్టర్ రైతు వేదికలలో మధ్యాహ్నం 3 గంటలకు "రైతు నేస్తం" కార్యక్రమంలో లబ్దిదారులు అవగాహన పొందాలని సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని కోరారు.

## బదనకల్ గ్రామంలో ఆలయాలకు అలారం లాక్‌ల పంపిణీ

ముస్తాబాద్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండలంలోని బదనకల్ గ్రామంలో ఆలయాల భద్రతను దృష్టిలో ఉంచుకొని అలారం లాక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ముస్తాబాద్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్



గణేష్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ సహకారంతో నిర్వహించబ డింది.గ్రామంలోని ఆలయాలలో ఉన్న విగ్రహాల పరిరక్షణతో పాటు దొంగతనా లను అరికట్టడమే లక్ష్యంగా ఈ లాక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు, హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే ముందు తమ ఇళ్లకు కూడా ఇలాంటి అలారం తాళాలు వేసుకుంటే మరింత భద్రత కలుగుతుందని, దొంగతనాలను సమర్థంగా అరికట్టవచ్చని సూచించారు.

## అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులకు బీమ్ సేన మిత్ర బృందం సన్మానం

ముస్తాబాద్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి ): అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులను బీమ్ సేన మిత్ర బృందం వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 25 కేజీల బియ్యాన్ని



ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సహకారం పట్ల అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, బీమ్ సేన మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ సేవలో భాగంగా అందించిన ఈ సహాయం మరింత సేవా కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## దాతల సహకారంతో పేదలకు

వేములవాడ,ఏప్రిల్,19:ప్రజాజ్యోతి. ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అం దిస్తున్న సహకారంతో గత 5 సం వత్సరాలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగం గా ఆదివారం రోజున లక్ష్మీ గణప తి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని అలాగే గత 5 సంవత్సరాలుగా అన్నదాన సేవాకార్య క్రమాలకు విరాళాలు అందిస్తూ ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు శ్రేయోభిలా షులకు ప్రతీరోజు క్రమం తప్పక పత్రికల్లో ప్రచురిస్తున్న పాత్రికేయ మిత్రులకు హృదయ పూర్వక కృ తజ్ఞతలు తెలియజేస్తూ అలాగే ట్రస్టు ద్వారా చేసే కార్యక్రమాల లో విశిష్టసే వలు అందిస్తున్న ట్ర స్టు సభ్యులను శాలువాతో ఘనం గా సన్మానించడం జరిగిందని అ న్నారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యు లు మధు మహేష్ మధు కవిత తోట రాజు (కౌన్సిలర్) డాక్టర్ బె జ్జంకి రవీందర్ మహమ్మద్ అబ్దు ల్ రఫీక్ వొద్యాల వేణు పొలాస రాజేందర్ నక్క వేణు గజ్జెల శ్రీని వాస్ సగ్గు రాహూల్ పసుల శ్రీధ ర్ ఏలేశ్వరపు సాయినాథ్ మఠం శివకుమార్ సిన్నన్ ముబారిక్ త దితరులు పాల్గొన్నారు



### ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులకు
## సన్మానం చేసిన మత్తి శ్రీనివాసరావు



**కల్లూరు ఏప్రిల్ 19 : ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సన్మాన కార్యక్రమం మతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మరెడ్డి, కార్యనిర్వాహక సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత, ప్రధాన కార్యదర్శి షేక్ .సిరాజుద్దీన్‌లను మత్తి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలంతా ఐక్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ నాయకులను గుర్తించి సన్మానించడం అభినందనీయమని హాజరైన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి కొండయ్య, యార్మల నర్సిరెడ్డి, సర్పంచ్ భూక్య రవీంద్రబాబు, యరకరెడ్డి బసివిరెడ్డి, వణుకూరి నర్సింహారెడ్డి, యలమరెడ్డి వెంకట రామిరెడ్డి, శీలం నారాయణరెడ్డి, బొడ్డు అప్పయ్య, షేక్.నబీ, వేముల కృష్ణ, షేక్ .జానీ, షేక్.భాజీ, అవులూరి శ్రీనివాసరెడ్డి, జక్కు కృష్ణయ్య, అంజమ్మ, శ్రీనుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతి

– ఇంటి పెద్ద కోల్పోవడంతో విషాదంలో కుటుంబ సభ్యులు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి** : తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతిచెందిన ఘటన మండలంలోని చింతపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఎనిగళ్ల వీరభద్రం (48) గత కొన్నేళ్లుగా తాడిచెట్లు ఎక్కుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిరిగానే ఆదివారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ఒక్కసారిగా మోకు జారి కిందపడ్డాడు. గమనించిన చుట్టుపక్కల వాళ్లు వచ్చి చూడగా బలంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంటి పెద్దను కోల్పో వడ ంతో కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు, గౌడ సంఘ ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## ఉద్యోగాల భర్తీ చేపట్టాలి

నిరుద్యోగ భృతిని చెల్లించాలి: ఏఐవైఎఫ్ డిమాండ్



**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను వంచించడం మానుకోవాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు తక్షణమే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఆకాశమే హద్దుగా వాగ్దానాలు చేసి, గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలోనూ, ప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతిని అందించడంలోనూ పాలకులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హక్కుల సాధన కోసం నిరుద్యోగ యువత అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాలు ఇప్పటికైనా మొండి వైఖరి వీడాలని హితవు పలికారు. లేనిపక్షంలో యువతను సంఘటితం చేసి ఉధృత పోరాటాలతో ప్రభుత్వాల మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

– జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19,(ప్రజా జ్యోతి)** జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆదివారం వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు , మీ సేవ కేంద్రాల మేనేజర్లతో గూగుల్ మీట్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధార్ ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు కల్పించినట్లుగానే ప్రతి రైతుకు 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడి) కేటాయించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడినట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి రైతుకు సంబంధించిన భూ యాజమాన్య వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ఫార్మర్ రిజిస్ట్రీ లో రూపొందించబడుతుందని చెప్పారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ రికార్డులను రైతుల ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీ జారీ చేయడం జరుగుతుందని వివరించారు.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయడం ద్వారా ఎటువంటి కొత్త చట్టబద్ధ యాజమాన్య హక్కులు కల్పించబడవని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రభుత్వ రికార్డులలో ఉన్న భూ వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా పీఎం కిసాన్ పథకం తదుపరి విడతల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.రాబోయే వర్షాకాలం సీజన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ, మొక్కజొన్న, పత్తి, ధాన్యం కొనుగోలు, యూరియా , ఇతర ఎరువుల పంపిణీకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అవుతుందని తెలిపారు, రైతులు తమ ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవచ్చని, లేక సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, మీసేవ కేంద్రాల వారు తమ పరిధిలోని ప్రతి రైతుకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా షైన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- – ముఖ్య అతిథులుగా రావినూతల సర్పంచ్ భూక్య భద్రునాయక్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరు
- – ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు, వేషధారణ
- – షైన్ స్కూల్ పిల్లల భవిష్యత్తు కోసం బాటలు వేస్తుంది
- – కరస్పాండెంట్ అన్సర్ పాషా
- – రావినూతల సర్పంచ్, బోనకల్ ఉపసర్పంచ్ ను సన్మానించిన షైన్ స్కూల్ సిబ్బంది





**బోనకల్, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావినూతల సర్పంచ్ భూక్య భద్రునాయక్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దమొత్తం లో హాజరయ్యారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, వేశాధారణలు అందరిని ఆకట్టుకున్నాయి.. ఈ సందర్భంగా బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండా మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు షైన్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు ఎంతగానో కృషిచేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో కూడా మంచి ఫలితాలు సాధించినందుకు యజమాన్యానికి ఉపాధ్యాయులకి అభినందనలు తెలిపారు. ఇంకా భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలు రావాలని, షైన్ హై స్కూల్ కి ఎప్పుడు తన సపోర్ట్ ఉంటుందని, ఏ సహాయం కావాలన్నా ముందు ఉంటానని హామీ ఇచ్చారు. కరెస్పాండెంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ... మన షైన్ హై స్కూల్ ఎప్పుడు పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేస్తుందని అన్నారు. విద్యార్థుల కి నాణ్యమైన విద్య అందించడమే వారి లక్ష్యం అన్నారు .. డైరెక్టర్ లాల్ మహమ్మద్ మాట్లాడుతూ... మన షైన్ హై స్కూల్ మీద తల్లిదండ్రులు ఎప్పుడు వారి ఆదర అభిమానాలు చూపించారని, వారి ఆదరణ, ఆశీస్సులు ఎప్పుడు ఇలాగే ఉండాలని అన్నారు. తల్లిదండ్రుల అండదండలు ఉంటే ఏదయినా సాధిస్తాం అన్నారు. అనంతరం రావినూతల సర్పంచ్ భూక్య భద్రు నాయక్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ లను షైన్ స్కూల్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

– సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు – అట్టహాసంగా దారేడు, పడమటి తండా, కామంచికల్ శాఖ మహా సభలు




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీయేనని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. కామాంచికల్, దారెడు, పడమటి తండా గ్రామాల్లో జరిగిన సీపీఐ శాఖ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ఇతర రాజకీయ పార్టీలకు ప్రజా సమస్యలపై పోరాడే తత్వం లేదని విమర్శించారు. పేదల కష్టాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం గళమెత్తే ఏకైక శక్తి ఎర్రజెండానేనని స్పష్టం చేశారు.ప్రజల హక్కుల సాధన, సంక్షేమం కోసం సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆయా శాఖల నూతన కమిటీలను అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కామంచికల్ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ పాషా, సహాయ కార్యదర్శిగా వెంకటకృష్ణ, పడమటి తండా సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా శంకర్, సహాయ కార్యదర్శి గారి నరేష్ , దారేడు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా మీరా , సహాయ కార్యదర్శిగా సుమన్ ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, అజ్మీరా రామ్మూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రమేష్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్,, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్తాకు రూ.4 లేదా రూ.5 ఇస్తేనే ఎగుమతులు..!




- –
- డ్రైవర్ల దందాకు రైతుల ఇబ్బందులు
- – లేకుంటే ఐదు రోజులైనా బస్తాలు వెళ్లేది లేదు
- – రైతులు నిరాకరించటంతో నిలిచిన ఎగుమతులు
- – చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:** రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులను లారీ డ్రైవర్లు ఇబ్బందులు పెడుతున్నారు. అడిగినంత ఇవ్వకుంటే లారీల ఎగుమతులు చేయటం లేదని రైతులు వాపోతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లో రైతుల గోడు ను పట్టించుకునే వారే కరువయ్యారు. కాంటా వేసిన బస్తాలను ఎగుమతి చేసేందుకు లారీ డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అవసరం ను బట్టి రూ.4 నుంచి రూ.5 వరకు ఇస్తేనే ఎగుమతులు చేస్తామని డిమాండ్ చేస్తున్నారు. దీంతో రైతులు వేలాది రూపాయాలు నష్టపోతున్నారు. ఇబ్బందులు పడలేక కొంత మంది రైతులు రూ.2 లను ఇచ్చి ఎగుమతులు చేయించుకుంటున్నారని పలువురు రైతులు పేర్కొంటున్నారు. మిల్లుల వద్ద లారీ దిగుమతుల కోసం రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నామని...ఆ నష్టం ను రైతులే డబ్బులు ఇవ్వాల్సిందేనని రైతుల వద్ద నుంచి బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు రోజుల నుంచి లారీలు రాకపోవటంతో ఎక్కడిబస్తాలు అక్కడే మూలుగుతున్నాయి కేంద్రం పై పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. రైతులు డబ్బులు ఇవ్వటం లేదు కాబట్టే రావటం లేదని రైతులు ఆరోపిస్తుండుగా.... మిల్లుల వద్ద దిగుమతులు ఆలస్యం అవుతుందని అందుకే రావటం లేదని నిర్వహాకులు తెలుపుతున్నారు. ఆరుగాలం పండించిన పంట విక్రయం కు వచ్చే సరికి అమ్ముకున్న మొక్కజొన్న ను ఎగుమతులు చేసుకోలేకపోతున్నామని రైతులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల ఇబ్బందులను పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పై సొసైటీ కార్యదర్శి రంగారావు ను వివరణ కోరగా...డ్రైవర్లు బలవంతం చేయటం లేదని... ఇష్టమైన వారు ఇస్తే మాకు సంబంధం లేదన్నారు. డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తే సహించమని పేర్కొన్నారు. లారీలు రానీ మాట వాస్తవం అన్నారు.







## మండుటెండల్లో.. చల్లని నేస్తాలు..!



- –
- భానుడి ప్రతాపం – జంకుతున్న జనం
- – వేసవి తాపం తీర్చే కొబ్బరిబొండాలు
- – కూలర్లు, ఏసీలకు పెరిగిన గిరాకీ
- – జిల్లాలో వెలిసిన జ్యూస్ స్టాల్స్
- – చిరు వ్యాపారులకు రోజురోజుకు పెరుగుతున్న గిరాకి

**ఇల్లందు, మార్చి 19, ప్రజాజ్యోతి** అందరూ మండుటెండను చూసి భయపడతారు... అబ్బో ఈ వేసవి ఎలా గడుస్తుందంటూ బెంబేలెత్తిపోతారు... కానీ ఈ ఏడాదికోసారి వచ్చే వేసవి కోసం చిరువ్యాపారులు ఎదురు చూస్తారు.. మండే వేసవి వారికి నాలుగు కాసులు అందించే కాలం. వారే వేసవి తాపానికి చల్లని మందులు ఇచ్చే శీతల పానీయాలు, పండ్ల రసాల వ్యాపారులు, రంజన్ ల అమ్మకందారులు.. గత కొన్ని రోజులుగా వేసవి తాపం రోజురోజుకు పెరుగుతుంది. మీరేం భయపడకండి.. మేమున్నామంటూ కొబ్బరి బోండాలు, తర్బుజాలు పలకరిస్తున్నాయి.. గత కొన్ని రోజుల నుండి ఎండ తీవ్రత పెరిగిన కొద్దీ పండ్ల రసాలు, కొబ్బరి బొండాలు, శీతల పానీయాలు, తర్బుజాలకు గిరాకీ పెరుగుతుంది. జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో జ్యూస్ స్టాళ్ళ దుకాణాలు వెలిశాయి. ప్రతి ఏడాది మాదిరిగానే బెంగుళూరు, రాజమండ్రి ల నుంచి కొబ్బరిబొండాలు, కాగజ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాల నుండి తర్బుజాలు అమ్మడానికి వస్తుంటాయి. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు పండ్ల రసాలు, తర్బుజాలు, కొబ్బరి బొండాలతో సేద తీరుతున్నారు. ప్రజలు చల్లదనాన్నిచ్చే వాటర్ మిలన్ ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఏంటి ఫ్రిజ్ గా పేరొందిన ఆదిలాబాద్ రంజన్ ల వ్యాపారం జోరందుకుంది. వ్యాపారం మార్చి లోనే ఊపందుకోవడంతో పండ్ల రసాలు, తర్బుజాలు, కొబ్బరి బొండాల వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో వెలసిన జ్యూస్ స్టాల్ లలో ఆపిల్, పైనాపిల్, గ్రేప్స్, సపోట, బనాన, క్యారెట్, వాటర్ మిలన్, స్ట్రాబెరీ తదితర పండ్ల రసాలు లభ్యమవుతున్నాయి. ఉదయం నుంచే భానుడి భగభగ మండుతూ తన ప్రతాపం చూపుతున్నాడు. సాధారణంగా ఏప్రిల్ లో కనిపించే శీతల పానీయాల దుకాణాలు మార్చిలోనే కోకొల్లలుగా వెలిశాయి. ఎండ వేడి నుండి తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్ల కొనుగోళ్లపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఫలానా దుకాణం అని లేకుండా అడుగడుగునా కూలర్లు విక్రయిస్తున్నారు. ఎలక్ట్రానిక్ దుకాణాల్లో ఏసీల గిరాకీ బాగానే పెరిగింది. నిన్న మొన్నటి వరకూ ఏసీలపై రాయితీలు ఇచ్చిన కంపెనీలు ప్రజల అవసరాలను గమనించి ధరలు పెరగడమే కాకుండా క్యాష్ ఆన్ డెలివరీ అంటున్నారు. లేనియెడల ఫైనాన్స్ లపై కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఎండ నుండి తట్టుకునేందుకు ప్రజల జీవన శైలిలో కూడా మార్పు వచ్చింది. వర్షాకాలంలో కనిపించే గొడుగులు పగటిపూట ప్రజల చేతుల్లో దర్శనమిచ్చే పరిస్థితి నెలకొంది. బ్రాండెడ్ కూలర్ల ధరలు చుక్కలనంటడంతో నాగ్ పూర్ కూలర్లపై ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు ఫ్రిజ్ ల కొనుగోళ్లపై ఆసక్తి చూపుతున్నారు. చల్లదనాన్ని ఇచ్చే వాటర్ మిలాన్ ల అమ్మకాలు జోరందుకున్నాయి. ప్రధాన కూడళ్ల వద్ద వెలసిన శీతలపానీయాల దుకాణాలు కళకళలాడుతున్నాయి. ఎండ వేడి నుండి తట్టుకునేందుకు ప్రజలు కొబ్బరిబోండాలను సేవించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏది ఏమైనా ఎండవేడిమి ఇప్పుడే ఇలా ఉంటే ఈనెల, మే, జూన్ నెలల సంగతి ఎలా ఉంటుందోనని ప్రజలు జంకుతున్నారు.

## ఎంఎంటీఎస్ రైళ్లలో అందరికీ ఉచిత ప్రయాణం

మొదటిపేజీ తరువాయి..

రామకృష్ణారావు తదితరులు ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవతో సమావేశమై చర్చించారు. జూన్ 2వ తేదీ నుంచి ఏడాది పాటు ఈ పథకాన్ని అమలుచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. వచ్చిన ఫలితాలు ఆధారంగా కొనసాగింపుపై నిర్ణయం తీసుకోవాలని యోచిస్తోంది. ప్రస్తుతం ఎంఎంటీఎస్ ట్రైన్ల ప్రయాణికుల సంఖ్య ఆధారంగా ఏడాదికి ద.మ.రైల్వేకు సుమారు రూ.10 కోట్ల ఆదాయం సమకూరుతున్నట్లు అంచనా. ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వచ్చాక పెరిగే ప్రయాణికుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రస్తుత ఆదాయాన్ని తాము ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం రైల్వేకు స్పష్టం చేసింది. కొవిడ్ ముందు వరకు ఎంఎంటీఎస్ ట్రైన్లకు ప్రయాణికుల నుంచి మంచి స్పందనే వచ్చింది. నిత్యం 121 రైళ్లలో 1.20 లక్షల మంది ప్రయాణించేవారు. ప్రస్తుతం 80–88 ఎంఎంటీఎస్ రైళ్లు తిరుగుతున్నాయి. ప్రయాణికుల సంఖ్య 38వేల నుంచి 42,000 ఉన్నట్లు సమాచారం. ఎంఎంటీఎస్ రైళ్ల ఫ్రీక్వెన్సీ సరిగా లేకపోవడం, సమయపాలన లేకపోవడం కారణంగా ఆదరణ తగ్గుతోంది. ఎంఎంటీఎస్ ట్రైన్లలో అందరికి ఉచిత ప్రయాణం అమలుచేయాలని కోరుతూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా, పురపాలక అభివృద్ధి శాఖ స్పెషల్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ద.మ.రైల్వే జీఎంకు లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డి మార్చి 26న ఎంఎంటీఎస్ సర్వీసులపై సమీక్షించారని అందులో పేర్కొన్నారు. ఆయన సూచనల్ని లేఖలో ప్రస్తావించారు. మరోవైపు హైదరాబాద్ నగరంలో తెల్లవారుజామున 5గంటల నుంచే మెట్రో సేవలను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ తెలంగాణ సీఎస్ రామకృష్ణరావును కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు రోజే అనేక రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయని.. ఇలా వచ్చే రైళ్లన్ని ఉదయం 4–5 గంటల మధ్యలోనే హైదారాబాద్‌లోని కీలక స్టేషన్‌లైన సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి స్టేషన్ చేరుకుంటున్నాయని తెలిపారు. అంతేకాదు హైదరాబాద్ నుంచి వివిధ రాష్ట్రాలకు వెళ్లే వందేభారత్ సమా ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్లు సైతం అదే సమయంలో బయల్దేరుతున్నాయన్నారు. ఈ సమయంలో మెట్రో సేవలు అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆయన తెలిపారు.

## హైదరాబాద్‌లో వడగండ్ల వాన

తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అకాల వర్షం దంచికొట్టింది. హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ నగరంలో అకాల వానతో పాటు వడగళ్ల వర్షం కురిసింది. సికింద్రాబాద్, తిరుమలగిరి, అల్వాల్ మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. మియాపూర్ మదీనాగుడా ప్రాంతాల్లో ఇదురు గాలులతో కుడిన వర్షం కురిసింది. చింతల్ పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు కింద రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్ని ద్విచక్రవాహనాలు ధ్వంసం అయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అటు సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.

# ఆదివాసి గిరిజన గుండెల్లో చెరగని నెత్తుటి మరక

### ఇంద్రవెల్లి ఘటనకు 45 ఏళ్లు

### నాడు నిర్బంధాలు నిషేధాజ్ఞల మధ్య అమరవీరుల సంస్మరణ సభలు

### నేడు స్వేచ్ఛాయుత వాతావరణం లో అమరవీరుల ఘనంగా నివాళి

### నేటికీ నెర వేరని ఆ ఇంద్రవెల్లి అమరవీరుల ఆకాంక్షలు

దేగల శంకర్ ఉమ్మడి ఆదిలా బాద్ బ్యూరో, ఎప్రిల్ 19, (ప్ర జా జ్యోతి)

జల్, జంగల్, జమీన్ నినాదం తో ఆదివాసి గిరిజనుల విము క్తి కోసం పోరాడి అమరులైన ఆదివాసి గిరిజనుల అమర వీ రులకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తోంది ఇంద్రవెల్లి స్థూపం. ఆదివాసి గిరిజనుల గుండెల్లో చెరగని ఆ రక్తపు మరక కు నిలువెత్తు సాక్ష్యం.అడవి బిడ్డల గుండెల్లో మానని గాయం. భూమి.. భుక్తి....విముక్తి..... నినాదంతో తమ హక్కుల "కోసం తుడుం మోగించి పో రాడిన ఆ అడవి బిడ్డలపై కురిసిన తుపాకీ గుండ్ల వర్షానికి నిలువెత్తు సాక్ష్యమే ఈ ఎరుపు రంగు స్థూపం. ఈ పోరాటంలో పోలీసుల తూటా లకు వందలాది మంది అమా యక అడవి బిడ్డలు అమరు లయ్యారు. ఈ నెత్తుటి గాయాన్ని మిగిల్చిన ఘటనకు నేటి తో 45 ఏళ్లు గడిచాయి.1981 ఏప్రిల్ 20 న జరిగిన ఈ సం ఘటన ఆదివాసి గిరిజనులు గుండెల్లో మాత్రం అది మానని గాయంగానే మిగిలిపోయింది. మరోవైపు ఈ ఘటనకు నిదర్శనంగా నిలుస్తున్నది ఇంద్ర వెల్లి లోని నిలువెత్తు అమర వీరుల స్మారక స్థూపం. ఈ స్థూపం ఆ దారి వెంట వచ్చి పోయే వారికి నాడు జరిగిన సంఘటనలో అమరత్వం పొందిన ఆదివాసీ గిరిజన వీ రుల త్యాగాలను గుర్తుచేస్తూ నే ఉన్నది.

#### ఆ రోజు అసలు ఏం జరి గింది?

అసలు ఆరోజు జరి గిందేంటి. ఎందుకు వందలాది మంది అమాయక ఆదివాసి గిరిజను లు అమరులయ్యారు? ఆది వాసీ గిరిజనులు చట్టబద్ధ మై న హక్కుల కోసం, రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో గిరిజను లు పోరుబాట పట్టారు. జరు గు తున్న దౌర్జన్యాలను ఎదు రించడం మొదలు పెట్టారు. భూ సమస్య పరిష్కారం కో సం తుడుంమోగించి పోరును మరింత ఉధృతం చేశారు. ఇందులో భాగంగా ఇంద్రవెల్లి లో 1981 ఏప్రిల్ 20న బహి రంగ సభ ఏర్పాటు చేశారు.ఆ రోజు సోమవారం, వారాంత పు సంత కూడా కావడం, మ రోవైపు బహిరంగ సభను ఏ ర్పాటు చేయడం తో భారీ సం ఖ్యలో ఆదివాసీ గిరిజనులు ఇంద్ర వెల్లి కి తరలివచ్చారు. తొలుత సభకు అనుమతి నిచ్చిన పోలీసులు ఆతర్వా త ఈ సభకు అనుమతి లేదని భారీగా పోలీసులను మోహ రించారు. ఈసభను అడ్డుకునే ప్రయత్నం కూడా చేశారు. సభ జరగకుండా పలు నిషేదాజ్ఞ లు కూడా విధించారు. భారీగా తరలివస్తున్న ఆదివాసి గిరిజ నులను ఎక్కడికక్కడ అడ్డు కు న్నారు. ఇంద్రవెల్లి లో పోలీ సులు 144 సెక్షన్ విధించారు. అయినా ఆదివాసీ గూడాల నుంచి వందలాదిగా తరలి వచ్చిన ఆ అడవి బిడ్డలతో ఇంద్రవెల్లి పూర్తి గా జనసంద్రం గా మారింది. పోలీసులు తు పాకులు ఎక్కుపెట్టి జనాలను అదుపు చేసే ప్రయత్నం చేశా రు. ఈ క్రమంలో పోలీసులు, ఆదివాసీలకు మధ్య మాటా మాటా పెరిగి పరిస్థితి కాల్పు లకు దారితీసింది. అప్పటి ఆర్డీవో ఆదేశాల మేరకు పోలీసు లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో .



వందలాదిమంది ఆదివాసి గిరిజనులు నేల కొ రిగినప్పటికీ అధికారిక లెక్కల ప్రకారం కేవలం13మంది అమాయక ఆదివాసీ లు చని పోయినట్టు ప్రభుత్వ రికార్డు ల్లో ఉన్నది. అయితే అంతక న్నా ఎక్కువ మందే మరణిం చారని పౌరహక్కుల సంఘా లు పేర్కొన్నాయి. ఈ కాల్పులతో ఆదివాసి గిరిజనులు చెల్లాచదరం అయి చెట్టు కొక్కరూ పుట్ట కొక్కరూ పరుగు లు తీశారు. ఒక భయానక వాతావరణం నెలకొంది.చాలా మంది గాయాలతో బయట పడ్డారు. అప్పటి నుంచి ఏటా ఏప్రిల్ 20 న ఆదివాసి గిరిజ నులు ఇంద్ర వెల్లి అమ రవీరు ల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటూ అమరులకు నివాళి అర్పించడం అనవా యితీగా వస్తున్నది.

#### అమరుల స్మారకార్థం అడ విలో వెలసిన స్థూపం

పోలీసుల కాల్పుల ఘటనలో మృతి చెందిన ఆదివాసులు స్మారకార్థం సిపిఐ ఎంఎల్ రైతు కూలి సంఘం ఆధ్వర్యం లో 80 అడుగుల స్థూపాన్ని ని ర్మించారు. కానీ ఆ స్థూపాన్ని 1986 లో కొందరు గుర్తు తెలి యని వ్యక్తులు పేల్చి వేశారు. దీంతో ఆదివాసులు స్థూపం కోసం చేపట్టిన ఆందోళనల ఫ లితంగా మరోసారి 1987లో స్థూపాన్ని నిర్మించారు. ఇక్కడే ఏటా ఏప్రిల్ 20న అమర వీరు లకు నివాళులు అర్పిస్తున్నా రు. ఏప్రిల్ 20న ఈ ప్రాంతం లో 144 తో పాటు పలు ఆంక్ష లు విధించే వారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆంక్షలను కొంత సడలించడం తో గిరిజన సంఘాలు, ప్రతిని ధులు, ఆదివాసీ గిరిజనులు ఇంద్రవెల్లి స్థూపం వద్దకు వచ్చి నివాళులు అర్పిస్తున్నారు.

#### ఈ అమర వీరుల స్థూపం పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృ ష్టి

ఇంద్ర వెల్లి లోని అమరవీరుల స్థూపంపై ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించా రు. తెలంగాణ సీఎంగా బాధ్య తలను చేపట్టిన తర్వాత ఎ న్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇంద్రవెల్లి ఘటనలో అమరులైన వారి కుటుంబా లకు కొంత ఓదార్పు నిచ్చారు. పోలీసుల రికార్డు ప్రకారం 15 మంది అమరవీ రుల కుటుం బాలకు ఇంటి స్థలాలను కేటా యించారు. రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేశారు. వీరికి ఐటీడీఏ ద్వారా రుణాల చె ల్లింపునకు హామీ కూడా ఇ చ్చారు. కొందరికి స్వయం ఉ పాధిని సైతం కల్పించారు. ఇంద్రవెల్లి అమర వీరుల స్థూ పాన్ని స్మృతి వనంగా తీర్చిది ద్దేం దుకు ఆ స్తూపం చుట్టూ మరో అర ఎకరం భూమి సే కరించి రూ.97 లక్షల నిధుల ను కేటాయించి స్మృతి వనం పనులను పూర్తి చేశారు. స్మృ తివనం పనులు పూర్తి కావడంతో ఇప్పుడు ఆ ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణా న్ని తలపిస్తున్నది. ప్రతి సంవ త్సరం అధికారికంగా ఇంద్రవె ల్లి లో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నారు. దీని కి ప్రజా ప్రతినిధులు, వివిధ



పార్టీల నాయకులు పెద్ద ఎ త్తున ఇంద్రవెల్లికి తరలివచ్చి అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నారు. ఇందులో భా గంగా నేడు 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద ఆ దివాసి గిరిజనులు పెద్ద ఎత్తు న నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# నేడు రెండో విడత రైతుభరోసా విడుదల



మొదటిపేజీ తరువాయి..

జరిగిన బహిరంగ సభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి విడత నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.3,590 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు రెండో విడత నిధుల విడుదలతో సాగు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న రైతులకు పెద్ద ఉపశమనం కలగనుంది. మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధుల విడుదల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, సన్న బియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 70 లక్షల మంది రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశామని, ఈ నిధులు రేపటిలోగా రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. మిగిలిన రూ.5,400 కోట్లను రెండు విడతలుగా (ప్రతి 20 రోజులకు రూ.2,700 కోట్లు) జమ చేసి, మొత్తం 45 రోజుల్లోగా ఎకరానికి రూ.6,000 చొప్పున మొత్తం రూ.9,000 కోట్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల హామీ మేరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోకే నిధులు చేరుస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను సవరించి, అర్హులైన ప్రతి చిన్న, సన్నకారు మరియు కౌలు రైతుకు ఈ సాయం అందేలా పక్కా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం కోట్లాది మంది రైతులకు పెద్ద ఊరటనిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. నిధుల జమను పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం రైతుల కోసం రెట్టింపు ఖర్చు చేస్తోందని గణాంకాలను వివరించారు.
బీఆర్ఎస్ హయాంలో నెలకు సగటున రూ.2,533 కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు సగటున రూ.5,500 కోట్లు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్, రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాలకు వెనకడుగు వేయకుండా ఇప్పటి వరకు రూ.1.30 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. తెలంగాణ వరి సాగులో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, గత ఏడాది 2.58 కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించామని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించాలని కోరారు.



గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ యువతను,విద్యా వ్యవస్థను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, లోక్ భవన్ కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో గవర్నర్ పలు నిర్మాణాత్మక సూచనలు చేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. విద్యార్థులు విద్యాసంస్థల్లో అడుగుపెట్టే తొలి రోజే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో ఉండాలని గవర్నర్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ పొందే సమయంలోనే 'మేము మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం వాటిని ప్రోత్సహించం' అని విద్యార్థుల నుంచి అధికారికంగా ప్రమాణ పత్రం తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు

# ఆమోదించండి

మొదటిపేజీ తరువాయి..

కల్పించాలని, విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్ సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్రస్థాయిలో చైతన్యం తీసుకురావడానికి జూన్ 12న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ లేని సమాజం ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలపై రేవంత్ రెడ్డితో గవర్నర్ చర్చించారు. కేవలం డ్రగ్స్ అంశమే కాకుండా, రాష్ట్రంలోని విద్యా రంగంలో మౌలిక వసతులు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విద్యావేత్తల పోస్టులు, ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలపై భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా సంస్థల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. గవర్నర్ చేసిన ప్రతిపాదనల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఆయన సూచించిన విధంగా అడ్మిషన్ల సమయంలో అఫిడవిట్లు తీసుకోవడం, విద్యార్థులతో ప్రమాణం చేయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 12న జరగబోయే కార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి నెలకొన్న ఉత్కంఠను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగుతున్న మహమ్మద్ అజారుద్దీన్ పదవికి ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. రాజ్యాంగం ప్రకారం, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ కాకుండా మంత్రిగా ప్రమాణం చేసిన వ్యక్తి, ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30 నాటికి ఆరు నెలలు పూర్తి కానున్నాయి. ఒకవేళ ఈలోగా గవర్నర్ ఆయన ఎమ్మెల్సీ నియామక ఫైల్‌పై సంతకం చేయకుంటే, ఆయన తన మంత్రి పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది. శనివారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి రాజ్యాంగపరమైన చిక్కులు రాకుండా వివరణ ఇచ్చారు. గతంలో కోర్టులో ఉన్న సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయినందున, తక్షణమే ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967